01ATP18F_01ATP18F.qxd 18-02-2026 PM 10:52 Page 1





అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 19 ఫిబ్రవరి 2026 పేజీలు : 04

# ఉరవకొండకే తలమానికం గవిమఠ సంస్థానం..!

❖ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న మఠం
❖ 21 నుంచి చంద్రమౌళీశ్వరుని బ్రహ్మోత్సవాలు
❖ 24న పీఠాధిపతుల అడ్డపల్లకీ గ్రామోత్సవం
❖ 26న 'మహా రథోత్సవం' 27న లంకాదహనం



ప్రసిద్ధ గవిమఠ సంస్థానం ముఖ ద్వారం దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

ఉరవకొండకే తలమానికంగా నిలుస్తున్న తెలుగు రాష్ట్రాలతోపాటు కర్నాటకలోనూ ప్రసిద్ధి చెందిన పట్టణంలోని గవిమఠ సంస్థానం బ్రహ్మోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. మఠంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పాల్గుణ శుద్ధ పంచమి ఈనెల 21వ తేదీ శనివారం నుంచి మొదలై 28వ తేదీ ద్వాదశి శనివారం వరకు వారం రోజులపాటు కొనసాగనున్నాయి. మఠం 8వ పీఠాధిపతి జగద్గురు చెన్నబసవ రాజేంద్రమహాస్వామి, ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్, మేనేజర్ గంజి మల్లికార్జున పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి.



గవి సిద్ధేశ్వరస్వామి మూలవిరాట్

### చంద్రమౌళీశ్వరుని బ్రహ్మోత్సవాల వివరాలు:

వీరశైవ ఆగమశాస్త్రం ప్రకారం 21న పాల్గుణ శుద్ధ పంచమి శనివారం రాత్రి జరిగే కంకణధారముతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగనుంది. 22న షష్టి ఆదివారం రాత్రి నాగాభరణ ఉత్సవం, 23న సప్తమి సోమవారం రాత్రి నెమలి వాహనోత్సవం, 24న అష్టమి మంగళవారం ఉదయం గవిమఠ సంస్థానం 8వ పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామివారి అడ్డపల్లకీ ఉత్సవం వడ్డేర్ల సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగనుంది. అదేరోజు రాత్రి ఐరావత వాహనోత్సవం జరుగనుంది. 25న నవమి బుధవారం మధ్యాన్నం 1 గంటకు మహాగణారాధన, రాత్రి బసవేశ్వర వాహనోత్సవం జరుగనుంది. 26న దశమి గురువారం సాయంత్రం 4:35 గంటలకు చంద్రమౌళీశ్వరస్వామి మహా రథోత్సవం జరుగనుంది. 27న ఏకాదశి శుక్రవారం రాత్రి 7:30 గంటలకు లంకాదహనం జరుగనుండగా 28న ద్వాదశి శనివారం వారం రాత్రి అశ్వవాహనోత్సవం అనంతరం వసంతోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.



చంద్రమౌళీశ్వరస్వామి మూలవిరాట్

### అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు:

మహారథోత్సవం రోజు ఈనెల 26వ తేదీన గురువారం సాయంత్రం 6.30 గంటల నుండి 8 గంటల వరకు భక్తి ప్రవచనములు ధార్మిక, ఆధ్యాత్మిక ప్రభోదన కార్యక్రమాలు జరుగనున్నాయి. అనంతరం 'అమ్మ తొలిదైవం' సామాజిక సాంస్కృతిక స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు పోలీస్ కమ్యూనికేషన్స్ ఎస్ఐ పాటిల్ రాజశేఖర్ పర్యవేక్షణలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. 27న శుక్రవారం లంకా దహనం రోజు సాయంత్రం కనకదాసు తాలుకా కురుబ సంఘంచే గురువయ్యలకు పాలు తాపు కార్యక్రమం జరుగనుంది. రాత్రి 9 గంటలకు సరస్వతి నాట్య కళామండలిచే సత్యహరిశ్చంద్ర నాటకం ప్రదర్శించబడనుంది.

### గవిమఠ సంస్థానం విశిష్ట చరిత్ర :

గవిమఠ సంస్థానానికి వందల సంవత్సరాల చరిత్ర ఉంది. శైవ మత ప్రచారం కోసం దాదాపు రెండు శతాబ్దాల క్రితం ప్రారంభమైన ఈ గవిమఠంను కరిబసవ రాజేంద్ర స్వామి ప్రారంభించినట్లు తెలుస్తోంది. మఠం దినదినాభివృద్ధి చెందుతూ గవిమఠంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మహా రదజోత్సవం నిర్వహణ క్రీ.శ. 1814లో ప్రారంభమైంది. 1823 మధ్యకాలంలో మైసూరు మహారాజుకు అన్నం చూస్తే పురుగుల మాదిరిగా కనిపించే విధంగా బాధపడేవారని తీవ్ర మనోచింతనతో ఉన్న ఆయనను కరిబసవ రాజేంద్ర మహాస్వామి వారు ఆ చింతనను దూరం చేయడంతో మైసూరు మహరాజు స్వయంగా స్వామి వారి కాలికి గండపెండేరం తొడిగి సత్కరించారు. మొలకాల్మూరు సమీపంలో బుడ్డనహళ్లి గ్రామాన్ని జాగీరుగా ఇచ్చి 30 మనువుల వెండితోపాటు ఒక గజరాజును దాని పోషనార్థం 30 ఎకరాల మాన్యాన్ని అందజేశారు. ఈనేపథ్యంలో కరిబసవస్వామి వారు శైవ మత ప్రచారంలో దేశ సంచారం చేస్తూ దాదాపు 770 వరకు ఆంధ్ర, కర్నాటక ప్రాంతాల్లో శాఖా మఠాలను నెలకొల్పారు. వాటి నిర్వహణకు మాన్యాలు సేకరించారు. ఈ క్రమంలో గవిమఠం అన్ని హంగులతో విరాసిల్లుతుండగా ప్రభుత్వ పాఠశాలకు, ఆసుపత్రికి స్థలాన్ని దానంగా అందచేశారు. మఠం ఆవరణలోని స్థలాలను వినియోగించుకుంటూ జీవనోపాధి ఏర్పాటు చేసుకొని వందలాది మంది ప్రజలు జీవిస్తున్నారు. 1982లో రథోత్సవం అనంతరం లంకా దహనం రోజు ప్రమాదంలో పురాతన అపురూపమైన రథం దగ్ధమైంది. ఆ తరువాత 2002 నుంచి నూతన రథం తయారు చేయించి గతంలో మాదిరిగా ప్రతి యేడాది అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు.



చంద్రమౌళీశ్వరస్వామి రథం

### భక్తుల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు:

బ్రహ్మోత్సవాలు జరిగే వారం రోజులు ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక ప్రాంతాలనుండి తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతోందని గవిమఠ సంస్థానం దేవాదాయ, ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్, మేనేజర్ గంజి మల్లికార్జున ప్రసాద్ తెలిపారు. ఇప్పటికే మఠం ఆవరణాన్ని శుభ్రం చేయించి చలువ పందిళ్లు వేయించామని తెలిపారు. వేసవి ఎండలు మొదలువుతున్న దృష్ట్య భక్తులకు నీడ, తాగునీటి వసతి, తాత్కాలిక మరుగుదొడ్ల సౌకర్యాలు ఏర్పాటవుతున్నాయన్నారు. బ్రహ్మరథోత్సవం, లంకాదహనం రోజుల్లో పెద్దఎత్తున భక్తులు తరలిరానుండటంతో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీస్, అగ్నిమాపక, రెవిన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల సమన్వయంతో పటిష్ట చర్యలు చేపడుతున్నామని గంజి మల్లికార్జున ప్రసాద్ వివరించారు.

# లోగుట్టు పెరుమాళ్ళకెరుక..!

## నాడు...నేడు పనుల్లో గోల్ మాల్ గోవిందం... ..

- సిమెంటు పూతలతో... నిధులు సరిపెట్టారు....
- ఇది ఎర్రగుంట్లపల్లి పాఠశాలలో నాడు నేడులో జరిగిన అవినీతి బాగోతం...







పాఠశాల గోడలకు వేసిన సిమెంట్ పూతలు, బడి ముందు ప్రమాదకరంగా పగిలి బండలు, తరగతి గదిలో వృధాగా పడినటైల్స్

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 18ప్రభాతవార్త**

విద్యార్థిని, మంచి విద్యాబోధన అందించాలన్న సంకల్పంతో వారికి మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో మౌలిక వసతులు, కల్పించాలన్న సదుద్దేశంతో గత ప్రభుత్వ హయాంలో నాడు నేడు పథకం కింద పాఠశాలలను మంచి నిర్మాణాలతో అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో భారీగా నిధులను మంజూరు చేసింది. ఈ పథకం కింద శ్రీ సత్య సాయి జిల్లాలో పలు పాఠశాలలో అన్ని మౌలిక వసతులు చక్కని అహ్లాదకరమైన వాతావరణాన్ని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, కాంట్రాక్టర్లు తరగతి గదులను, మంచి బెంచులను, విద్యుత్ సౌకర్యాన్ని కల్పించి చక్కగా రూపు దిద్దారు. అయితే ఇందుకు భిన్నంగా, ధర్మవరం రూరల్ మండల పరిధిలోని ఆర్ ఎర్రగుంట్ల పల్లి పాఠశాలలో నాడు నేడు పథకం కింద చేపట్టిన పనులు బోసిపోయినట్లుగా సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాఠశాల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉండిపోయినట్లుగా ఆరోపణలు లేకపోలేదు. ఎర్రగుంట్ల పల్లి పాఠశాలకు నాడు నేడు పథకం కింద 16 లక్షలు ప్రభుత్వం నిధులను మంజూరు చేసినట్లుగా రికార్డులు చెబుతున్నాయి. ఇందులో కేవలం 6.75 లక్షలు మాత్రమే పాఠశాలల ఖాతాలో జమచేసి నిధులను వెచ్చించినట్లుగా తెలుస్తోంది. మౌలిక సౌకర్యాలు ఎలాంటివి చేపట్టకుండా సదరు ఉపాధ్యాయుడు అప్పనంగా భోం చేసినట్లుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తరగతి గదులకు, పెచ్చులూడి పోయిన పైకప్పులకు సిమెంటు పూతలు ఫుల్ గా పూసి నిధులను నిల్ చేసినట్లుగా తెలుస్తోంది. పాఠశాలలోని తరగతి గదులకు గ్రానెట్ రాయితో నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా, గతంలో ఈ పాఠశాలలో పని చేసిన ప్రధానోపాధ్యాయుడు గోల్మాల్ గోవిందం చేసినట్లుగా సర్వత్ర చర్చనీయాంశమైంది. అలాగే ప్రమాదకరమైన బండలు పాఠశాల చుట్టూ ఉండడం కోసమెరుపుగా నిలుస్తోంది. కాగా గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన 16 లక్షల నిధులలో కేవలం 6.75 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టి అరకొరగా పనులు చేసి నిధులు దుర్వినియోగం చేసినట్లు క్షేత్రస్థాయి పనులను బట్టి తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా నాడు నేడు పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులను 10 లక్షల రూపాయల వరకు మంజూరు చేశారు. అయితే ఆ నిధులు పాఠశాల మౌలిక వసతులకు, అభివృద్ధి పనులకు ఖర్చు చేశారా..? లేదా..? అన్న విషయం అధికారుల విచారణలో తేలాల్సి ఉంది. ఏది ఏమైనా ధర్మవరం మండలంలోని ఎర్రగుంట్ల పల్లి పాఠశాలలో నాడు నేడు పథకం కింద మంజూరైన నిధులన్నీ దుర్వినియోగమైనట్లుగా సర్వత్రా చర్చనీయమైనది. ఈ విషయంపై ఎంఈఓ గోపాల్ నాయక్ వివరణ కోరగా... పాఠశాలకు వచ్చిన గ్రాంటును పరిశీలించి అనంతరం ఆ పాఠశాలలో తనిఖీలు చేసి నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు.

# రాయలసీమ ప్రయోజనాలు పట్టించుకోని చంద్రబాబు

- సీమ ప్రాజెక్టుల నిర్లక్ష్యంపై పోరాడుతాం
- సీఎం చంద్రబాబుపై జిల్లా ప్రజా ప్రతినిధులు ఒత్తిడి తీసుకురావాలి
- విలేకర్ల సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్టీ నేతలు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్టీ నేతలు

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయలసీమ రైతాంగ ప్రయోజనాలను పక్కన పెట్టి స్వార్థ ప్రయోజనాల కోసం పని చేస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, సమన్వయ కర్తలు శైలజానాథ్, విశ్వేశ్వర్‌రెడ్డి, తలారి రంగయ్య, వై.వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఎప్పుడు అధికారంలో ఉన్నా రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోరని చంద్రబాబు హయాంలోనే ప్రాజెక్టులు నిర్వీర్యం అవుతాయని విమర్శించారు. గతంలో చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఆల్‌మట్టి డ్యాం ఎత్తును పెంచారని, మరోమారు ప్రస్తుతం పెంచుతున్నారని అయినప్పటికీ చంద్రబాబునాయుడు పట్టించు కోకపోవడం లేదని విమర్శించారు. అదే విధంగా నేడు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను గత వైసిపి హయాంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుడితే అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు ఆ ప్రాజెక్టును పక్కన పెట్టారని విమర్శించారు. ఎన్‌జిటి అనుమతి లేకపోవడంతోనే ప్రాజెక్టు పనులు ఆపారని అంతా అనుకున్నారని, కానీ తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ ప్రయోజనాల కోసం చంద్రబాబుతో మాట్లాడి పనులు ఆపేయించారని చెప్పారన్నారు. అయితే ఆ వ్యాఖ్యలను చంద్రబాబునాయుడు అందిస్తారని భావిస్తే అందుకు భిన్నంగా ఆయన వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. అమరావతి కోసం లక్ష కోట్లు తెస్తున్నారని, రాయలసీమ ప్రాజెక్టులకు మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని వైసిపి ఆధ్వర్యంలో దశల వారీగా ఉద్యమాలు చేపడుతామని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా ఈ ప్రాంత టిడిపి ప్రజా ప్రతినిధులు సీఎం చంద్రబాబుపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రాజెక్టులను పూర్తి చేసేలా చొరవ చూపాలని సూచించారు. జిల్లా పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రజల వాయిస్ వినిపించకపోతే రాబోయే తరాలు నష్టపోతాయని హెచ్చరించారు. రాబోయే రోజుఉల్లో చంద్రబాబు నిర్ణయాల వల్ల తాగునీటికే కాదు సాగు నీటికి కూడా ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. రాయలసీమ ప్రజలను చంద్రబాబునాయుడు మభ్య పెడుతున్నారని రాయలసీమ గొంతు తడవాలంటే రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు చర్యల మూలంగా రాయలసీమ ప్రాజెక్టులకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో రాజీ పడి, రాష్ట్ర, రాయలసీమ ప్రయోజనాల విషయంలో చంద్రబాబునాయుడు ద్రోహం చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. విలేకర్ల సమావేశంలో నగర మేయర్ మహ్మద్ వసీం, వైసిపి రాష్ట్ర కార్యదర్శి బిసి.రమేష్‌గౌడ్, రాష్ట్ర పిఏసి సభ్యులు మహాలక్ష్మి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కాగజ్‌ఘర్ రిజ్వాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, రాష్ట్ర క్రిస్టియన్ మోర్చ కార్యదర్శి జానీ, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు తదితరులు పాల్గొన్నారు.

# తంగేడుకుంట శోత్రియం భూములకు శాశ్వత పరిష్కారం చూపండి

- శాసనసభలో ప్రభుత్వానికి విన్నవించిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

తంగేడుకుంట శోత్రియం భూముల రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూరరెడ్డి బుధవారం శాసన సభలో ప్రభుత్వానికి విన్నవించారు. మండలంలోని తంగేడుకుంటలో 9999 ఎకరాల శోత్రియం భూముల్లో 150 ఏళ్లుగా అక్కడి ప్రాంత రైతులు వ్యవ సాయం చేసుకుంటూ జీవిస్తున్నారన్నారని, ఇప్పటి వరకూ వారికి పట్టాదారు పాసుపుస్తకాలు లేకపోవడంతో చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎమ్మె ల్యే సింధూరరెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. బ్యాంకుల్లో రుణా లు తీసుకోవాలన్నా చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.

అంతే కాకు ఒడా విత్తన పంపిణీ, ఇన్‌పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్, పంటల బీమాతో పాటు ప్రభుత్వ నుండి అందుతున్న రాయితీలను కోల్పోతున్నారన్నారు. కనుక డిప్యూటీ స్థాయి రెవెన్యూ అధికారిని నియమించి శోత్రియం భూముల రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని ముఖ్య మంత్రి నారా చంద్రబా బునాయు దును ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ప్రత్యేకంగా కోరారు. జిల్లా రెవెన్యూ యంత్రాంగం ద్వారా నివేదికలు తెప్పించుకుని పరిష్కరానికి చర్యలు తీసుకుంటామని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీ ఇచ్చా రు. శోత్రియం భూముల రైతుల సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే సిం ధూరరెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో శోత్రియం భూముల రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగింపు చర్యలు తీసుకోండి: ఎమ్మెల్యే రాజు

## తక్షణ చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు విద్యుత్ శాఖ మంత్రి ఆదేశాలు

**మడకశిర టౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నివశిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలపై నుండి అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉన్న హైటెన్షన్ విద్యుత్ వైర్లను తొలగించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను మడకశిర శాసన సభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీసత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు కోరారు. కాలనీల్లో అత్యధికంగా పేదవారు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారు ఉన్నారని వివరించారు. డిస్కాములు వసూలు చేసే షిఫ్టింగ్ ఛార్జీలను పేదవారు భరించలేరని, ప్రభుత్వమే ప్రత్యేకంగా జోక్యం చేసుకుని ఈ పనులను ప్రభుత్వ ఖర్చుతో చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో హైటెన్షన్ విద్యుత్ వైర్ల వల్ల ప్రమాదాలు జరిగాయని మంత్రికి తెలిపారు. మడకశిర నియోజ కవర్గం లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలపై నుండి వెళ్లే పాత 11కేవీ, 33కేవీ లైన్లపై ప్రత్యేక సర్వే చేయాలని, అవసరమైన ప్రదేశాల్లో ప్రభుత్వ నిధులతో పాత విద్యుత్ స్థంభాలు, విద్యుత్ తీగ లను తక్షణమే మార్చేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ మేరకు సమస్య కు సంబంధించిన వినతి పత్రా న్ని అందించారు. వినతి పత్రా న్ని పరిశీలించిన విద్యుత్ శాఖ మంత్రి తక్షణ చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారు లకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో దశాబ్దాల తరబడి మడకశిర నియోజ కవర్గంలో పేరుకు పోయిన దీర్ఘకాల సమస్యకు పరిష్కార మార్గం ఏర్పడ నుంది అని అన్నారు. ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ప్రత్యేక దృష్టి, పేదవారి సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యల ఫలితంగా మడకశిర ప్రజల కళ్లల్లో ఆనందం నింపుతామన్నారు.



విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటికి విన్నవిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

# శ్రీవారి సేవలో కర్ణాటక రాష్ట్ర మంత్రి మునియప్ప



మంత్రికి స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ కార్యనిర్వహణ అధికారి వెండిదండు శ్రీనివాసరెడ్డి, అర్చకులు

**కదిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామిని కర్ణాటక రాష్ట్ర మంత్రి కె.హెచ్ మునియప్ప బుధవారం దర్శించుకున్నారు. స్వామివారికి ఆలయ కార్యనిర్వహణ అధికారి వెండిదండు శ్రీనివాసరెడ్డి, ఆలయ అర్చకులు రెవెన్యూ, పోలీసు అధికారులు తూర్పు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణ గావించిన అనంతరం స్వామివారి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం, శేష వస్త్రాలతో సన్మానించారు.

# నేటి నుండి రంజాన్ మాసం ప్రారంభం

- మసీదులు, ప్రార్థనా స్థలాల వద్ద మంచినీరు, పారిశుద్ధం నిర్వహించాలని నగర కమిషనర్ ఆదేశాలు

**అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

నేటి నుండి ప్రారంభమవుతున్న రంజాన్ మాసం సందర్భంగా మసీదులు, ప్రార్థనా మందిరాల వద్ద మంచినీరు, సంపూర్ణ పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ జశ్వంతరావు బుధవారం శానిటేషన్ అధికారులను ఆదేశించారు. ముస్లింలు ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షలు నిర్వహించి నెల రోజులపాటు భక్తిశ్రద్దలతో ప్రార్థనలు చేసుకుంటారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులు సూచించారు. ముస్లీం సోదరులు ఎంతో పవిత్రంగా నిర్వహించుకునే ఈ రంజాన్ మాసంలో నిరంతరం పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని మసీదులు, ప్రార్థనా మందిరాల వద్ద పరిశుభ్రత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య పర్యవేక్షణ అదికారులకు సూచించారు.



నగరపాలక సంస్థ కమిషనర్ జశ్వంతరావు

మట్టి బకాసురులు...!
జిల్లా కేంద్రంలోని కొవ్వూరు నగర్ హత్య కేసు 24 గంటల్లోనే ఛేదింపు
శయనోత్సవంతో ముగిసిన లేపాక్షి బ్రహ్మోత్సవాలు 4>>

02ATP27_02ATP27.qxd 18-02-2026 PM 10:17 Page 1



## బాలికను లోబరుచుకొని అత్యాచారం నిందితులు అరెస్టు

హిందూపురం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

హిందూపురం మండలంలో దారుణం చోటు చేసుకుంది. మూడేళ్ల క్రితం కర్ణాటకలోని గౌరీ బిదనూరు నుంచి ఉపాధి కోసం బోయ సామాజిక వర్గానికి చెందిన తల్లి, కూతురు హిందూపురం మండలం బసనపల్లికి వచ్చి నివసిస్తున్నారు. భర్త చనిపోవడంతో ఆమె తన కూతురితో కలిసి కష్టాలు పడుతూ జీవిస్తుండగా అదే గ్రామానికి చెందిన కురుబ గోవర్ధన్ బాలికపై కన్నేశాడు. ఫోన్లో పరిచయం చేసుకొని మాయమాటలు చెప్పి మూడు రోజుల కిందట బాలికను ఒక ఇంటికి తీసుకెళ్లి పలుమార్లు అత్యాచారం చేసినట్టు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ఈ దారుణ సంఘటనను తెలుసుకున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారం చెప్పడంతో తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకొన్నారు. ఇతనికి సహకరించిన కురుబ సోము ను కూడా విచారిస్తున్నారు. ఇద్దరిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు సీఐ ఆంజనేయులు తెలిపారు.

## బాల్యవివాహాలు అరికడుదాం- సూపర్వైజర్

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



బాల్యవివాహాలపై ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

వేప్పులపర్తి సచివాలయం నందు బాల్య వివాహ ముక్తి భారత్ ప్రోగ్రాం కింద అవగాహన కార్యక్రమం నిర్వహించిన సూపర్వైజర్ రామాంజనమ్మ గ్రామంలో ఎక్కడ బాల్యవివాహాలు జరగకూడదని గ్రామ పెద్దలుకు,ప్రజలకు బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు గురించి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రామాంజనమ్మపంచాయతీ సెక్రెటరీ వరలక్ష్మి, ఏఎన్ఎం అంగన్వాడి టీచర్స్ లక్ష్మీదేవేంద్రమ్మ శృతి మరియు భీమప్ప వెంకటేష్ రుద్రప్ప ప్రజలు పాల్గొన్నారు

## అనారోగ్యంతో ఏయన్ యం రాజేశ్వరి మృతి

శెట్టూరు, ఫిబ్రవరి 18ప్రభాతవార్త



ఏయన్ యం.రాజేశ్వరి ఫైల్ ఫోటో

మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామంలో ఏ యన్ యంగా ఎంతోమంది ప్రజలకు ఆరోగ్య సేవలను అందించి మంచి గుర్తింపు పొందిన ఏయన్ యం అనారోగ్యంతో మంగళవారం వారి స్వగృహంలో మృతి చెందారు.స్థానిక వైద్య సిబ్బంది డాక్టర్ నిఖిత తమ సిబ్బంది నివాళులు అర్పించి తమ కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా వైద్యాధికారి. డాక్టర్ నిఖిత మాట్లాడుతూ.. ఈమె విధులలో ఎటువంటి సమస్యలు లేకుండా నిర్విరామంగా ప్రజలకు మంచి వైద్య సేవలు అందించి అందరి హృదయాలలో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారని ఈమె సేవలు మరిచిపోలేనివని వారిసేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గ్రామప్రజలు కుటుంబ సభ్యులు అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

## జిల్లా వైసీపీ రైతు ప్రధాన కార్యదర్శిగా గాజుల రామాంజినేయులు

కంబదూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



వైసీపీ నాయకులు గాజుల రామాంజినేయులు

వైఎస్ఆర్ సీపీ అనంతపురం జిల్లా రైతు ప్రధాన కార్యదర్శిగా కంబదూరు మండలం అండేపల్లి కి చెందిన గాజుల రామాంజినేయులు ను వైసీపీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం ఆయన పేరును ప్రకటిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేసింది. తనపై నమ్మకం ఉంచి జిల్లా రైతువిభాగం కమిటీలో చోటు కల్పించి నందుకు వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి,జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, నియోజక వర్గం ఇన్ ఛార్జ్ తలారి రంగయ్య, వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉమామహేశ్వర్ నాయుడు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వైసీపీ రైతు ప్రధాన కార్యదర్శి గాజుల రామాంజినేయులు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. స్థానిక వైసీపీ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్లాస్టిక్ నిషేధ యజ్ఞంలో చిన్న మార్పుతో పెద్ద ప్రయత్నం

### పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల ముందడుగు

### శ్రీ సరస్వతీ విద్యా మందిరం ఆదర్శ కార్యక్రమం

కళ్యాణదుర్గం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త




ప్లాస్టిక్ కవర్లను ప్లాస్టిక్ బాటిల్ లో ఉంచి చెత్త వ్యాప్తి జరగకుండా చిన్నారులు చేసిన చిన్న ప్రయత్నం

కళ్యాణదుర్గం పట్టణంలో పర్యావరణ పరిరక్షణ దిశగా ఒకచక్కని మార్పుకు నాంది పలికారు శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాల విద్యార్థులు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించాలనే లక్ష్యంతో, విద్యార్థుల ఇళ్ల నుంచే అలవాట్లలో మార్పు తీసుకువచ్చే వినూత్న కార్యక్రమాన్ని పాఠశాల ప్రారంభించింది. ప్రతి ఇంటి నుంచి రోజూ సగటున 10 నుంచి 20 వరకు ప్లాస్టిక్ కవర్లు వాడకం అనంతరం చెత్తగా మారుతున్నాయని గుర్తించిన పాఠశాల యాజమాన్యం, వాటిని చెత్త బుట్టలో చెల్లాచెదురుగా పడేయకుండా ఖాళీ వాటర్ బాటిళ్లలో నింపి, మూత బిగించి సురక్షితంగా పారవేయాలనే విధానాన్ని అమలు చేస్తోంది. ఈ విధానం ద్వారా చెత్త సేకరణ సులభమవడమే కాకుండా, వీధుల్లోతిరిగే జంతువులు ప్లాస్టిక్‌వల్ల నష్టపోకుండా రక్షణ పొందుతున్నాయి. ఇంకా ముందడుగు వేసి, సేకరించిన ప్లాస్టిక్‌ను ఈకో బ్రిక్స్‌గా మార్చి, పర్యావరణహిత నిర్మాణ పనులకు వినియోగించే యోజనను కూడా పరిశీలిస్తున్నారు. ఈ సులభమైన అలవాటును విద్యార్థులే స్వయంగా ప్రారంభించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్లాస్టిక్ వాడకం తగ్గించి ప్రకృతిని కాపాడాలనే సందేశంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ ద్వారా, ఒక చిన్న మార్పుతోనే పెద్ద ఫలితం సాధించవచ్చు" అన్న ఆలోచనను సమాజానికి గుర్తుచేస్తున్నారు. శుభ్రమైన కళ్యాణదుర్గం, హరిత కళ్యాణదుర్గం లక్ష్యంగా సామాజిక స్పృహను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పాఠశాల ప్రధానాచార్యులు కరణం తిరుమల రావు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, చురుకుగా పాల్గొంటున్న విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో తెలియజేస్తూ, ఈ విద్యార్థుల ప్రయత్నం సమాజానికి ఒక ఆదర్శంగా నిలుస్తోంది.

## అంగన్వాడి కేంద్రాలకు ప్రీస్కూల్ మెటీరియల్

బెలుగుప్ప, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

బెలుగుప్ప మండలం గ్రామము సుజలాన్ రీమాన్, మాస్ సంస్థల వారు అంగన్వాడి అంగన్వాడి కేంద్రం 1 2 3 కేంద్రాలకు ప్రీస్కూల్ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప గ్రామ ప్రజలు, పిల్లల తల్లులు అంగన్వాడీ కార్యకర్తలు హాజరైనారు. రీమాన్ సంస్థ నుంచి సత్యా, మాస్ సంస్థ నుంచి ప్రవీణ్ హాజరయ్యారు.

## శివాజీ విగ్రహానికి వైసి రూ.1.25 లక్షలు విరాళం

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



విరాళం అందిస్తున్న చంద్రశేఖర్

సూగూరు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పాలకమండలి చైర్మన్ వైసీ చంద్రశేఖర్ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు కోసం రూ. 1.25 లక్షల విరాళం అందజేశారు. పట్టణంలోని మేళాపురం సర్కిల్ సమీపంలో నిర్మిస్తున్న శివాజీ విగ్రహం చుట్టూ స్టోన్ వర్క్ కోసం ఈ మొత్తాన్ని ఆయన బుధవారం అందించారు. కార్యక్రమంలో శివాజీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు చలపతి, ప్రాణేష్, ప్రవీణ్, ఆర్టీసీ జగదీష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### - మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్

బెలుగుప్ప, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్

కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన విశిష్ట గుర్తింపు సంఖ్య రిజిస్ట్రేషన్‌ను పంట సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ తెలిపారు. మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న మొత్తము 11349 మంది రైతులకు గాను ఇప్పటివరకు 7565 మంది రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా మండలం వ్యాప్తంగా 3784 మంది రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందని తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ నుంచి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యాంత్రీకరణ, క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీ ఎరువుల పంపిణీ మొదలగు వ్యవసాయ పథకాలు రైతులకు అందాలంటే ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య రిజిస్ట్రేషన్ నెంబరు ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. కావున ఇప్పటివరకు రైతు విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతులు తమ యొక్క ఆధార్ కార్డు,పట్టాదారు పాస్ పుస్తకము మరియు ఆధార్ కార్డుకు లింక్ అయినా ఫోన్ నెంబర్ ను తీసుకొని మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదిస్తే ఏపీ ఎఫ్ ఆర్ నందు రైతు యొక్క విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేస్తారని తెలిపారు. కావున ప్రతి రైతు ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా రైతు విశిష్ట గుర్తింపు కార్డు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ వెల్లడించారు.

## బాంబు బెదిరింపులతో ఉరవకొండ కోర్టులో అప్రమత్తత..!

### - జిల్లా కోర్టు ఆదేశాలతో కోర్టు హాల్ నుంచి బయటకొచ్చిన జడ్జీ, అడ్వకేట్లు, సిబ్బంది

### - సరిగ్గా ఉదయం 12.05 నిమిషాలకు బాంబు పేలుతుందని జిల్లా కోర్టుకు ఈ-మెయిల్

### - తనిఖీలు నిర్వహించిన పోలీసులు, మధ్యాన్నం నుంచి యథాతథంగా కోర్టు కార్యకలాపాలు

### కోర్టు వెలుపల అడ్వకేట్లు, సిబ్బంది



ఉరవకొండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



కోర్టు ఆవరణంలో వివిధ పనుల మీద వచ్చిన ప్రజలు

బాంబు బెరింపులతో ఉరవకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సర్వత్రా అప్రమత్తత కనిపించింది. బుధవారం ఉదయం రోజూ తరహాలో కోర్టు కార్యకలాపాలు మొదలైన కొద్ది సేపటికే జిల్లా కోర్టు నుండి ఆదేశాలు రావడంతో జడ్జీ డి.దుర్గాకళ్యాణి, అడ్వకేట్లు, కోర్టు సిబ్బంది కార్యకలాపాలను ఎక్కడికక్కడ నిలిపివేసి కోర్టుహాల్ నుండి బయటకువచ్చేశారు. కోర్టులోఆర్డీఎక్స్ బాంబులుపెట్టామని అవిసరిగ్గా 12.05 గంటలకు పేలుతాయని జిల్లా కోర్టుకు వచ్చిన ఈ–మెయిల్ బెదిరింపులతో సర్వత్రా ఉత్కంఠనెలకొంది. అడ్వకేట్లు, కోర్టుపనిమీద వచ్చిన సామాన్యులను కోర్టు సిబ్బంది కోర్టు ఆవరణం నుండి హడావుడిగా బయటకు పంపివేశారు. ఈక్రమంలోనే జడ్జీ అక్కడి నుండి వెళ్లిపోగా ఉరవకొండ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు, విడపనకల్లు ఎస్ఐ ఖాజాహుసేన్ సిబ్బందికి కోర్టుకు చేరుకొని కొద్దిసేపు కోర్టు లోపల, బయట తనిఖీ నిర్వహించారు. అయితే ఎక్కడా బాంబుల ఆనవాళ్ళు కనబడలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మధ్యాన్నం తరువాత జడ్జీ డి.దుర్గాకళ్యాణి కోర్టుకు చేరుకోగా యథావిధిగా కోర్టు కార్యకలపాలు, కేసుల విచారణ కొనసాగింది. కాగా జిల్లా కోర్టుకు వచ్చిన బాంబు బెదిరింపు మెయిల్ కారణంగా జిల్లా అంతటా కోర్టులను అప్రమత్తం చేసిన బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. ఇదిలా ఉండగా దాదాపు 20 రోజుల క్రితం కూడా ఇదే తరహాలో కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు సమాచారం.

## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలో శ్రీ శ్రీనివాస విద్యా నికేతన్ విద్యార్థుల ప్రతిభ

బెలుగుప్ప, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త




విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

మండలంలో విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ హై స్కూల్ మరోసారి తన ప్రతిభ పటిమను రుజువు చేసింది. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు ఉన్నప్పటికీ విద్యార్థులను రాష్ట్రస్థాయి అబాకస్ వేదిక్ మాథ్స్ పోటీలలో పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి విశిష్ట విజయాలను సాధించారు. బి సంతోష్ కె.ఆదిత్య చంద్రారెడ్డి, బి.జ్ఞానేశ్వర్ (రైసింగ్ స్టార్ రైసింగ్), రాష్ట్రస్థాయిలో మిర్చి తమ పాఠశాల కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారు కఠినమైన పోటీలో విజయవాడ కేంద్రం నందు రాష్ట్ర స్థాయిలో జరిగినటువంటి పోటీలలో పాల్గొని ముఖ్యంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులను అధిగమిస్తూ రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానాన్ని సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని, విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం వారిని అభినందించారు.

## జిల్లా టీచర్ల క్రికెట్ జట్టుకు ఘనంగా సత్కరించిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



క్రికెట్ కప్పు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ , డీఈవో

రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన శ్రీ సత్యసాయి జిల్లా టీచర్ల క్రికెట్ జట్టుకు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో బుధవారం అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి టీచర్ల క్రికెట్ టోర్నమెంట్‌లో శ్రీ సత్యసాయి జిల్లా జట్టు విజయం సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతి క్రీడాకారునికి శాలువాలు, మెమెంటోలు మరియు మెడల్స్ ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీరు క్రీడల్లో చూపిన ప్రతిభ ప్రశంసనీయమన్నారు. అదే విధంగా విద్యార్థులను కూడా విద్యతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దే బాధ్యత క్రీడా ఉపాధ్యాయులపై ఉందన్నారు. డీఈవో కృష్టప్ప మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో సత్యసాయి జిల్లా టీచర్స్ ఈ టోర్నమెంట్‌లో గెలవడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ డివైఈవో జాన్ రెడ్డప్ప, ధర్మవర ఎంఈఓ గోపాల్ నాయక్, ఎస్ జి టి ఎఫ్ సెక్రటరీ లక్ష్మీనారాయణ, సుహాసిని, సెక్టోరల్ ఆఫీసర్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు బాలయ్య పర్యటన

హిందూపురం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం ఇక్కడికి రానున్నారు. తొలుత లేపాక్షి మండలంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. తదుపరి 11 గంటలకు పట్టణంలో 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పట్టుగూళ్ల నూతన మార్కెట్ భవనానికి శంకుస్థాపన చేస్తారు. కిరికెర లో విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభం, బాలంపల్లి, ముదిరెడ్డిపల్లి మొదలగుచోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. ఈనెల 20న బాలకృష్ణ తన స్వగృహం నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభిస్తారు.

## పాఠశాలకు రాకపోయినా ప్రెజెంట్స్ వేస్తాం

గుమ్మఘట్ట ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

పాఠశాలకు రాకపోయినా పిల్లలకు మాత్రం ప్రజెంట్లు వేస్తారు అనేది నిరూపించిన పూలకుంట అయ్యప్ప నగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మండల పరిధిలోని పూలకుంట గ్రామంలోని ఉన్నటువంటి అయ్యప్ప నగర్ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం దాదాపుగా 142 మంది విద్యార్థులు హాజరైనట్టు రికార్డులలో నమోదు చేశారు. అయితే 15 మంది దాకా పిల్లలు పాఠశాలలో లేరు ఎందుకు రాలేదని ఉపాధ్యాయులను ప్రభాత వార్త అడగగా పిల్లల తల్లిదండ్రులు మా పిల్లలకు అటెండెన్స్ వేయమని చెప్పారు. అందుకే రికార్డులలో నమోదు చేశామని తెలపడం గమనార్హం మిడ్ డే మిల్స్ కూడా 142 మంది నమోదైంది 142 మంది విద్యార్థులు లేరు 15మంది దాకా పిల్లలు తక్కువగా ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాల దీపిక తీర్చిదిద్దాలని ఎంతో కృషి చేస్తుంది అయితే అయ్యవార్లు మాత్రం హాజరు ఇష్టానుసారంగా వేసుకోవడం విద్యార్థులు స్కూలుకు రాకుండానే హాజరు నమోదు చేయడం పై ఎంఈవో సోమశేఖర్ ను వివరణ కోరగా ఆ సమయంలో పిల్లలు బయటకు వెళ్ళారు పాఠశాల కు వెళ్లి జరిగిన విషయం పై ఉపాధ్యాయులు ను విచారిస్తామని తెలిపారు.

## నాగేపల్లి కీ బస్సు నడపాలని విద్యార్థుల ధర్నా

### ప్రతిరోజు హెచ్ ఎల్ సి కెనాలపై నడుచుకుంటూ వస్తున్నాము - రోడ్డెక్కిన విద్యార్థులు

### ఎమ్మెల్యే చెప్పిన పట్టించుకోని డిపో మేనేజర్



బస్సు కోసం విద్యార్థుల ధర్నా చేస్తున్న దృశ్యం

కనేకలు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కనేకల్లు మండల పరిధిలోని నాగేపల్లీ నుంచి మాల్యం కి హై స్కూల్ విద్యార్థి ప్రతిరోజు 80మంది విద్యార్థులు నడుచుకుంటూ హెచ్.ఎల్.సి కెనాలపై మాల్యం పాఠశాలకు వస్తూఉంటారు. బస్సు సౌకర్యాలు లేకపోవడం వలన ఈ కెనాలపై నాగేపల్లి నుండి మాల్యం వరకు నడిచి వెళ్లాలంటే ఎన్నో ప్రమాదాలులను దాటుకుంటూ వస్తూఉన్నాము బస్సు సౌకర్యం కల్పించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడేలేరని విద్యార్థులు బుధవారం రోడ్డెక్కి ధర్నానిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మాకు గత 2 సంవత్సరాల నుండి చదువులకోసం మాల్యానికి వెళ్ళు చున్నాము మాకు గతంలో సరిగా బస్సు వచ్చేది ఇపుడు రావట్లేదు మాకు 8,30,మార్నిందనగేపల్లికిరావాలి అని,ఈవినింగ్ మాల్యానికి 4,30, నిమిషాలకి రావాలని అధికారులను కోరుతున్నాము అన్నారు. బస్సు సౌకర్యం కల్పించాలని ధర్నా చేస్తున్నట్లు వారు తెలిపారు. మేము హెచ్ ఎల్ సి కెనాల్ మీదుగా నడిచి వెళ్ళు చున్నాము ఆటోలు పట్టుకొని పాఠశాలకు వెళుతూఉన్నాము. ఈఇబ్బందులవలన కొంతమంది విద్యార్థులు పాఠశాలను కు వెళ్లడం మానేశారు చదువులు ఆపేశారు అన్నారు. ఈవిషయ పై ఎమ్మెల్యే కాల్వశ్రీనివాసులుచెప్పిన ఆర్టీసీ డిపోమేనేజర్ పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఆవేదన వెలకక్కారు , మాకు సహాయము చేయలేని పక్షములో రాయదుర్గం ఆర్టీసీ డిపో ఎదురుగా పెద్దగా ధర్నా నిర్వహిస్తాము అన్నారు , ఇప్పటికైనా నాగేపల్లి విద్యార్థుల బాధలను రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు స్పందించి ఆర్టీసీ అధికారులపై ఒత్తిడి తెచ్చి నాగేపల్లికి పాఠశాల వేలకు బస్సు నడిపే విధంగా చూసి విద్యార్థులు చదువుకునేలా చేయాలని నాగేపల్లి విద్యార్థులు కోరుతున్నారు.

## జూనియర్ కళాశాల మైదానంలో సోలార్ వెలుగులు

పెనుకొండ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:



సోలార్ లైట్లు ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాలతో పెనుకొండ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానం చుట్టూ మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ పర్యవేక్షణలో బుధవారం టిడిపినాయకులు సోలార్‌విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడంతో సోలార్ వెలుగులు విరజిమ్మాయి. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు పట్టణ ప్రజలు విద్యార్థులు సౌకర్యంకోసం సోలార్ విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోలార్ లైట్ల ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ ఎన్డీయే కూటమి నాయకులు మైదానాన్ని సందర్శించి, పనుల పురోగతిని సమీక్షించారు. కార్యక్రమంలో అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు,పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, టిడిపి నాయకులు వార్డు ఇన్చార్జిలు త్రివేంద్ర నాయుడు, బాబుల్ రెడ్డి, పట్టణ కమిటీ నాయకులు చెంద్రాయుడు,ప్రభంజన్ కుమార్, షౌకత్, షమీ, బి.ఎస్ రాము, నారాయణ నాయక్, కృష్ణ మూర్తి, మల్లికార్జున. మహిళా నాయకురాలు చంద్రకాంతమ్మ, నాయకులు సాయి ప్రసాద్, పట్టణ బూత్ ఇన్ చార్జి లు సోము,శ్యాపురం రాము, ఆంజనేయులు. బీజేపీ రామకృష్ణ, రామాంజనేయులు, హనుమంతు, హరీష్. జనసేన నాయకురాలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అంజన్నను దర్శించుకున్న జిల్లా ఎస్పి జగదీష్

గుంతకల్లు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



స్వామివారి దర్శనానికి వెళుతున్న ఎస్పి జగదీష్

ప్రసిద్ధ కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామిని బుధవారం జిల్లా ఎస్పి జగదీష్ దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి మేడేపల్లి విజయరాజు, వేదపండితులు, అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఎస్పికి స్వామివారి శేష వస్త్రం, చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎస్పి వెంట పలువురు సిఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## భక్తజన సందోహం నడుమ శివపార్వతుల పూల పల్లకి ఉత్సవం

లేపాక్షి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



ముత్యాల పల్లకిలో ఊరేగుతున్న స్వామివారు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన లేపాక్షి దుర్గ, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి శివపార్వతుల పూల పల్లకి ఉత్సవం భక్తజన సందోహం నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. 10 గంటలకు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన



ఆకట్టుకుంటున్న కీలుగుర్రాల నృత్య ప్రదర్శన

అనంతరం ఆలయం నుండి ప్రత్యేకంగా అలంకరించిన పూల పల్లకి వాహనంపైకి తీసుకువచ్చారు. లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ప్రత్యేక పూజలు అనంతరం పూల వల్లకి ఉత్సవం ముందుకు సాగింది. పూల పల్లకి ఆలయ ప్రధాన రహదారి, రాజా వీధి, స్థానిక బస్టాండ్, భజన మందిరం మీదుగా కంచిసముద్రం రహదారి నుండి రాజ వీధి గుండా ఆలయానికి చేరుకుంది. పూల పల్లకి ముందు కీలుగుర్రాల నృత్యం అందరినీ అలరించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ పూల పల్లకి ఉత్సవాన్ని తిలకించేందుకు వేలాదిమంది తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నరసింహమూర్తి, అన్నదాన కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న లారీ

### - వ్యక్తికి తీవ్ర గాయాలు

లేపాక్షి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



తీవ్రంగా గాయపడిన నగేష్

మండల కేంద్రానికి సమీపంలోని విజెడ్పి ఉన్నత పాఠశాల వద్ద బుధవారం తెల్లవారు జామున ద్విచక్రవాహనాన్ని ఓ లారీ ఢీకొంది. ఈ సంఘటనలో కంచిసముద్రం గ్రామానికి చెందిన నగేష్ తలకు బలమైన గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. లేపాక్షి నుండి కంచిసముద్రం వైపు లారీ వెళుతోంది. ఆ సమయంలో కంచిసముద్రం నుండి లేపాక్షికి ద్విచక్రవాహనంపై వస్తున్న నగేష్‌ను లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో నగేష్ తలకు తీవ్రగాయాలయ్యాయి. బాధితున్ని 108 అంబులెన్స్ వాహనంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించాలని వైద్యులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## రీ-సర్వే పనులను తనిఖీ చేసిన ఆర్డీఓ

చిలమత్తూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



పునఃసర్వే రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఓ

చిలమత్తూరు మండలంలోని దేమకేతేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే జాయింట్ ఎల్పీఎం ప్రత్యేక డ్రైవ్‌ను పెనుకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆనంద్‌బాబు బుధవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పునఃసర్వే రికార్డులు, భూ హద్దులు, ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్స్, ఆన్‌లైన్ డేటా నవీకరణ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భూ రికార్డుల్లో తప్పులు లేకుండా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, గ్రామ అకౌంట్లలో సమయానుకూలంగా డేటా చేర్చాలని సూచించారు. జాయింట్ ఎల్పీఎం హోల్డర్లు, సర్వే సిబ్బందితో మాట్లాడి పనుల పురోగతిని ఆరా తీశారు. పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మనోజ్‌కుమార్, డిటి జగన్నాథ్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మాతృ మరణాలపై సమీక్షా సమావేశం

### సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం

శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

జిల్లాకలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో జూన్ నుండి డిసెంబర్ 2025 వరకు జిల్లాలోనమోదైన ఆరు మాతృమరణాలపై సమీక్షాసమావేశం నిర్వహించబడింది.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. ఫైరోజ బేగం మాతృమరణాలకు దారితీసినకారణాలను విపులంగావివరించి, సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రమాద సూచనలు ఉన్న గర్భిణులను ముందస్తుగా గుర్తించి, నిరంతర పర్యవేక్షణలో ఉంచాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ, ప్రసవసమయంలో ఏతల్లి మరణించకూడదని, జననంసమయంలో ఏశిశువు మరణించకూడదని స్పష్టంచేశారు. మాతాశిశు మరణాలరేటును తగ్గించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అన్నిశాఖలఅధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.గర్భిణుల ఆరోగ్య పర్యవేక్షణ, సమయానికి వైద్య సేవలు అందించడం, అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను వినియోగించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లాస్థాయి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, ఆశా మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాతా శిశు మరణాలపై సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

03ATP18_03ATP18.qxd 18-02-2026 PM 10:57 Page 1



## విద్యార్థులకు వెంటనే హాల్ టికెట్లు ఇచ్చి పరీక్ష రాయించాలి - ఎన్ఎస్‌యుఐ నాయకులు


సాకే సాయికుమార్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

పరీక్షల సమయంలో విద్యార్థు లకు హాల్ టికెట్లు ఇవ్వకుండా తీవ్రమైన ఇబ్బందులకు గురి చేసే కార్పొరేట్, ప్రైవేట్ కళాశాల యాజమాన్యులపై చర్యలు తీసుకో వాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి సాకే సాయికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 23 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబో తున్నాయని, అయితే మొత్తం ఫీజు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులను కళాశాల యాజ మాన్య ం భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని అన్నారు. దీంతో విద్యార్థులు చదు వుపై దృష్టి సారించలేకపోతున్నారన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసే కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలలపై అధికారులు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్‌యుఐ నాయకులు బండారు శివ, మురళీకృష్ణ, మంజునాథ్ పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యతే అక్షరాంధ్ర లక్ష్యం


మాట్లాడుతున్న టిసిఎస్ ప్రతినిధి అఫీజ్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సంపూర్ణ అక్షరాస్యతే అక్షరాంధ్ర లక్ష్యమని టిసిఎస్ ప్రతినిధి అఫీజ్ పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని అక్షరాంధ్ర కేంద్రాన్ని టిసిఎస్ ప్రతినిధి అఫీజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని కార్యాక్రమాల నిర్వహణ, అభ్యాసకుల పురోగతి తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పి.శ్రీధర్, మెప్మా సిఎంఎం కాటమయ్య హాజరయ్యారు. సమావేశ భవనంలో జరిగిన ఆర్‌పిలకు టిసిఎస్ సంస్థకు సంబంధించిన 15 వీడియో వయోజన విద్య అక్షర కేంద్రాలకు అనుసంధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ వీడియోలు విద్యపట్ల కలిగే ఆసక్తిని పెంచడానికి ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.

## వర్క్‌మాస్టర్ 105 ట్రాక్టర్‌ను ఆవిష్కరించిన న్యూ హాలండ్

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సిఎన్‌హెచ్ బ్రాండ్ అయిన న్యూ హాలండ్, హెచ్‌విఎసి క్యాబిన్‌తో కూడిన వర్క్‌మాస్టర్ 105 ట్రాక్టర్‌ను విడుదల చేసింది. ఇది వారి హై హార్స్‌పవర్ ట్రాక్టర్ల పోర్ట్‌ఫోలియోలో సరికొత్త జోడింపు అని సిఎన్‌హెచ్ ఇండియా ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ నరీందర్ మిట్టల్ తెలిపారు. న్యూ హాలండ్ యొక్క 106 హెచ్‌పి ట్రాక్టర్ శ్రేణిలో వచ్చిన ఈ కొత్త వేరియంట్ అన్ని వాతావరణాలకు అనుకూలమైన ఆపరేటర్ సౌకర్యాన్ని, అధునాతన పనితీరు ఫీచర్లను అందిస్తుంది. కఠినమైన వ్యవసాయ పరిస్థితుల్లో సౌలభ్యం, మన్నిక మరియు ఉత్పాదకతకు ఇది కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందన్నారు. 106 హెచ్‌పి శక్తి, 3.4లీటర్ ఎఫ్‌పిటి ( ఫియట్ పవర్‌ట్రెయిన్ టెక్నాలజీస్) ట్రెమ్ 4 ఇంజిన్‌తో పనిచేసే వర్క్‌మాస్టర్ 105... తక్కువ ఆర్‌పిఎమ్ వద్ద కూడా అద్భుతమైన పనితీరును మరియు ఇంధన సామర్థ్యాన్ని అందిస్తుందని తెలిపారు. మన ప్రాంతీయ రైతులకు హైహెచ్‌పి ట్రాక్టర్ అనుభవాన్ని పునర్నిర్వచించే శక్తి, పనితీరు, అన్ని కాలాలకు తగిన సౌకర్యాన్ని ఇది అందిస్తుందని పేర్కొన్నారు.

## అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయానికి పుస్తకాల వితరణ


పుస్తకాలను వితరణ చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సాంఘిక సంక్షేమ శాఖ కళ్యాణదుర్గం విశ్రాంత ఉపసంచాలకులు శ్రీ ఏ. సత్యనారాయణ గారు రచించిన పలు పుస్తకాలను ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థకు విరాళంగా అందజేశారు. బుధవారం జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో తాను రచించిన అక్షర విన్యాసములు, గేయములుపాటలు, అనే పుస్త కాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్‌కి స్వయంగా అందజేశారు. చైర్మన్ వడ్డే వెంకట్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథా లయ సంస్థ కార్యదర్శి పి. కమ్మన్న, సీనియర్ అసిస్టెంట్ రాజు, అసిస్టెంట్ లైబ్రేరి యన్ డి.గోవిందు, జూనియర్ అసిస్టెంట్ హెచ్.రామాంజనమ్మ, రికార్డ్ అసిస్టెంట్ విజయ, ఆఫీస్ సబార్డినేట్ పి.శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ జశ్వంత్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్


జిల్లా గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్‌తో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ జశ్వంత్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జశ్వంత్ రావుని ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ బుధవారం మర్యాదపూర్వకంగా కలి శారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో కమిషనర్‌కు చైర్మన్ వడ్డే వెంకట్ పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు నగరంలోని గ్రంథాలయాల అభివృద్ధి, పాఠకులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు.

## పవిత్ర రంజాన్2026 ప్రారంభ మాసం నెలవంక శుభాకాంక్షలు - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్


కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఆల్‌మేవా నేతలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

"పవిత్ర రంజాన్ మాసం" సందర్భంగా జిల్లా ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం మైనార్టీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 1 గంట కాల పరిమితిని సడలింపు కోరుతూ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ (ఆల్ మేవా) అసోసియేషన్ సంఘం నేతలు కలెక్టర్ ఓ.ఆనంద్‌కు వినతి అందించారు. అందుకు స్పందించి నెల రోజులు పాటు భక్తిశ్రద్ధలతో రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు నమాజు ప్రార్థనలు చేపట్టే క్రమంలో వారికి 1 గంట సేపు సమయాన్ని ప్రార్థనలు నిర్వహించుకునేం దుకు ప్రభుత్వం సడలింపును జారీ చేయడాన్ని హర్షించారు.

## గ్రామాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం


టిడిపి నేత మురళిని సన్మానిస్తున్న దృశ్యం

రాప్తాడు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ గ్రామాలను అభివృద్ధి చేస్తుందని టిడిపి మండల ఇ న్చార్జి ధర్మవరపు మురళి పేర్కొన్నారు. బుధవారం రాప్తాడు మండల పరిధి లోని హంపాపురం గ్రామం నందు 1కోటి 50 లక్షలతో హంపాపురం నుండి చిగిచెర్ల మెయిన్ రోడ్డు వరకు తారు రోడ్డు వేసేందుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మురళి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్లు తారు రోడ్లు వీధిలైట్లు వేస్తూ గ్రా మాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ మండలాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైతులకు ప్రజలకు సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ లక్ష్మీనారాయణ పంచాయతీరాజ్ ఏఈ కిషోర్ కుమార్ ఏపీఓ సావిత్రి మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు కాంట్రాక్టర్లు అశోక్ బైటీని ప్రసాద్ నంబూరి నాగరాజు ప్రతాప్ క్లస్టర్ ఇంచార్జ్ రాము వాటర్ షెడ్ యోగేంద్ర ఫీల్డ్ అసిస్టెంట్ మధు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగల పూడి అనిత చేతులు మీదుగా పలువురికి సన్మానం




హోం మంత్రి అనిత చేతుల మీదుగా మెమెంటో అందుకుంటున్న మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు శేఖన్న, ఇతర ముఖ్యులు

అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో

విజయవాడలోని మినర్వా కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ద్వారా ముఖ్యమైన కొందరికి వెటరన్స్ డే సందర్భంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘ అధ్యక్షుడు కెప్టెన్ దూదేకుల షేకన్నకు మూమెంటో అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా హోం మంత్రి దగ్గర కెప్టెన్ షేకన్న ఉరవకొండ నియోజకవర్గంలోని సైనికపు రం గురించి ప్రస్తావించగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పయ్యావుల కేశవ్ సైనికపురం అభివృద్ధి కొరకు చేయుచున్న విషయాలను తెలుసుకొని మాజీ సైనికులకు వారు చేయుచున్న సేవలను తెలుసుకొని సంతోషించారు. ఈ కార్యక్రమంలో సన్మానించబడ్డ ప్రముఖులలో అనంతపురం జిల్లా మాజీ సైనిక సంఘ ప్రధాన కార్యదర్శి పట్నం ఉమామహేశ్వరరావు, ట్రెజరర్ తిమ్మారెడ్డి, కెప్టెన్ నంజిరెడ్డి, గంగన్న, వెంకట రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## పివికెకెలో ముగిసిన సాంకేతిక శిక్షణ కార్యక్రమం


సాంకేతిక కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు, విద్యార్థులు, కళాశాల ప్రతినిధులు

అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో

నగరంలోని పివికెకెఐటి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, కార్పొరేట్ రెడినెస్ ట్రెనింగ్ సెల్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ (ఆంధ్రప్రదే శ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ–ఎపిఎస్ఎస్‌డిసి సంయుక్తంగా నిర్వహించిన వారం రోజుల అన్సిస్ (ఎఎన్ఎస్‌వై), హైపర్‌మెష్ (హైపెస్‌మెష్)" పై సాంకేతిక శిక్షణ కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమానికి డేటా ప్రో సంస్థకు చెందిన రిసోర్స్ పర్సన్ (వనరుల నిపుణుడు) జయపాల్ రెడ్డి హాజరై విద్యార్థులకు సాఫ్ట్‌వేర్‌ల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా మెకానికల్ ఇంజనీరింగ్‌లో అన్సిస్ మరియు హైపర్‌మెష్ వినియోగం, డిజైనింగ్ మరియు అనాలిసిస్ (విశ్లేషణ) ప్రక్రియల్లో స్ట్రక్చర్స్ (నిర్మాణ భాగాలు) మరియు మెష్‌ల ప్రాధాన్యతను స్పష్టంగా వివరించారు. పరిశ్రమల్లో ఈ సాంకేతికతల వినియోగంపై ప్రాక్టికల్ ఉదాహరణలతో అవగాహన కల్పించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధి దృష్ట్యా క్యాంపస్‌లో ఆధునిక సాంకేతికతలను ప్రవేశపెట్టడం అభినందనీయమని తెలిపారు. ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ (శిక్షణ మరియు నియామకాల అధికారి) శ్రీమతి వహీదా గారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఇలాంటి శిక్షణా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ మాట్లా డుతూ..ప్రస్తుత గ్లోబల్ పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంలో ముందుండాలంటే ఇలాంటి శిక్షణలు అత్యంత అవసరమని పేర్కొన్నా రు. పివికెకెఐటి ఎల్లప్పుడూ నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందని, పరిశ్రమలకు అనుగుణమైన సాంకేతిక విద్యను అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. మెకానికల్ విభాగా ధిపతి డా.బాల సుబ్రహ్మ ణ్యం మాట్లాడుతూ.. తాజా సాంకేతిక పరిజ్ఞానంపై పట్టుసాధించడం ద్వారా విద్యార్థులు మెరుగైన ఉపాధి అవకాశాలను పొందగల రని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. వారం రోజుల పాటు నిర్వహించిన ఈ సాంకేతిక శిక్షణ కార్యక్రమంలో మెకానికల్ విభాగానికి చెందిన విద్యార్థులు మరియు అధ్యాపకులు చురుకుగా పాల్గొని తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకున్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాల్గొన్న విద్యార్థులు తమ అనుభవాలను పంచుకొని, భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

## బైపాస్ సర్జరీ తో శాశ్వత పరిష్కారం కాదు

### - కొత్త బ్లాకేజీలపై అప్రమత్తత అవసరం మెడికవర్ వైద్యుల కీలక సూచనలు



మాట్లాడుతున్న మెడికవర్ వైద్య బృందం

అనంతపూరం వైద్యం,18 ఫిబ్రవరి ప్రభాతవార్త

బైపాస్ సర్జరీ చేయించుకున్న తర్వాత గుండె సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని భావించడం ప్రమాదకర మని, కాలక్రమేణా కొత్త బ్లాకేజీలు ఏర్పడే అవకాశం ఉన్నందున నిరంతర వైద్య పర్యవేక్షణ తప్పనిసరి అని మెడిక వర్ హాస్పిటల్స్ గుండె నిపుణులు వెల్లడించారు. అనంతపురం జిల్లాకు చెందిన 70 ఏళ్ల వృద్ధుడికి 17 ఏళ్ల తర్వా త మళ్లీ గుండె రక్తనాళాల్లో తీవ్రమైన బ్లాకేజీలు ఏర్పడిన కేసును విజయవంతంగా చికిత్స చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ 2008లో ట్రిపుల్ వెసెల్ బైపాస్ సర్జరీ చేయి ంచుకున్న రోగి ఇటీవల తీవ్రమైన ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో మెడికవర్ హాస్పిటల్స్‌లో వచ్చా రు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రమోద్ కుమార్ కుచులకుంటి ,చీఫ్ ఆఫ్ కార్డియాలజీ, డైరెక్టర్ స్ట్రక్చరల్ హార్ట్ అడ్వాన్స్‌డ్ కరోనరీ ఇంటర్వెన్షన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాంజియోగ్రామ్ పరీక్షల్లో గతంలో అమర్చిన గ్రాఫ్ట్‌లలో తీవ్రమైన బ్లాకేజీలు ఉన్నట్లు గుర్తించి. అత్యాధునిక ఐవియుఎస్ సాంకేతికత సహాయంతో రెండు స్టెంట్లను విజయవంతంగా అమర్చామన్నారు. అనంతరం డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ బైపాస్ సర్జరీ అనేది గుండె సమస్యలకు ముగింపు కాదని, ఒక దశలో చికిత్స మాత్రమేనని శస్త్రచికిత్స అనంత రం కూడా రోగి జీవనశైలిలో మార్పులు చేయకపోతే, బీపీ, మధుమేహం, కొలెస్ట్రాల్ నియంత్రణలో లేకపోతే మళ్లీ బ్లాకేజీలు వచ్చే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఛాతీ నొప్పి లేదా శ్వాస ఇబ్బందిని సాధారణ గ్యాస్ సమస్యగా తీసుకోవడం తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుంది. క్రమం తప్పకుండా ఫాలోఅప్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా మాత్రమే గుండెను దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉంచుకోవచ్చుని పేర్కొన్నారు. భోగి క్రమం తప్ప కుండా ప్రతి ఐదు ఏళ్లకు ఒకసారి యాంజియోగ్రామ్ పరీక్ష చేయిం చుకోవాలని అలాగే ఈ సి జి ,ఎకో, టిఎంటి వంటి పరీక్షలు సైతం చేయాలన్నారు

## పంట సాగు చేసిన ప్రతి రైతు పంటను నమోదు చేసుకోవాలి !



ఈ పంట నమోదును పరిశీలిస్తున్న అధికారులు

రాప్తాడు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ప్రతి రైతు కూడా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు జిఎం అల్తాఫ్ అలీ ఖాన్ పేర్కొన్నారు. బుధవారం రాప్తాడు మండలం గంగలకుంట గ్రామంలో ఈ పంట నమోదు చేసిన పంట పొలాలను అనంతపురం జిల్లా వ్యవసాయ సహాయ సంచా లకులు జిఎం అల్తాఫ్ అలీ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రబీ 2025-26 సీజన్‌లో పంటసాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. తద్వారా అన్ని ప్రభు త్వ పథకాలు వర్తించే అవకాశం ఉంటుందని చెప్పారు.

ఈ నెల 20న చివరి తేదీ అని తెలిపారు. అలాగే మండలంలోని ప్రతి రైతు కూడా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య (ఎపిఎఫ్ఆర్) నమోదును ఆర్ఎస్‌కెలలో చేసుకోవాలని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం రైతుల కోసం ఎపిఎఐ ఎంఎస్ 2.0 యా ప్‌ను తయారు చేసుకోవాలన్నారు. అందులో వ్యవసా యానికి సంబం ధించి అన్ని సూచనలు సలహాలు ఉంటా యి. అందువలన రైతులు అందరూ ఈ యాప్‌ను ఉపయోగి ంచుకోవాలని తెలిపారు. ఈ యాప్‌లో ఉబెరిజషన్ ద్వారా వ్యవసాయ పనిముట్లు మరియు డ్రోన్ సర్వీస్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపా రు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్. కృష్ణ చైతన్య ఏ ఈ ఓ సుజిత విహెచ్ఎ గిరి బాబు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రైతుల బడ్జెట్‌ను నిరసిస్తూ 23న నిరసనలు

### - రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున


మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో రైతులకు ఒరిగిందేమీ లేదని, పైగా తీవ్ర నిరాశపరిచిందని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చిరుతల మల్లికార్జున ఆరోపించారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు డి.చిన్నప్ప యాదవ్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మల్లికార్జున మాట్లాడుతూ.. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం, ఫిబ్రవరి 14న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లు రైతుల ఆశలపై నీళ్ల చల్లినట్లయ్యాయని మండిపడ్డారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, రైతులను అప్పుల బారిన పడేలా చేసే విధానాలు అవలంబిస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 23న జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రైతులకు పిలుపు నిచ్చారు. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సం ఖ్యలో పాల్గొని నిరసనలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు బండి రామకృష్ణ, రవీంద్ర, చికెన్ బాషా, వీరనారప్ప పాల్గొన్నారు.

## భూమిసమస్యలను పరిష్కరించండి - ఆవేదన వ్యక్తంచేస్తున్న రైతులు


తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సురేష్

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

భూమిసమస్యలను పరిష్కరించాలని తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన నీరుగంటి సురేష్ గత 6 సంవత్సరాలనుండి సంబందిత తహాశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారులు మారుతున్నారే తప్ప భూమి సమస్యలను పర్కిరించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెల్లితే బుక్కరాయసముద్రం పొలంలో సర్వేనంబర్ 220-2లో 4-18 ఎకరాల భూమిని నీరుగంటి కొండప్పకు 1977లో డి పట్టాఇచ్చారు. ఆయన చనిపోయినతరువాత అతని భార్య నీరుగంటి వెంకటమ్మ పేరుమీద ఆన్‌లైన్‌లో పేరు నమోదుచేశారు.డి పట్టా పొందినప్పటి నుండి ఆ పొలంలో పంట పెట్టుకుంటూ జీవనం చేసుకుంటున్నారు .వెంకటమ్మ చనిపోయిన తరువాత వారి కుటుంబ సభ్యులు 7 మంది భాగపరిష్కారాలు చేసుకొని ఒక్కొక్కరు 60 సెంట్లు భాగపరిష్కారాలు చేసుకొని వాటికి సంబందించిన వివరాలను సంబందిత రెవెన్యూ అధికారులకు అందజేసి ఆన్ లైన్‌లో ఎక్కించాని తెలి పారు. 2021 నుండి ఇంతవరకు ఆఫీసులచుట్టూ తిరుగుతున్నా సమస్యను పరిష్కరించలేదు, ఈ మద్యనే ఆ భూమిని మేము కొనుగోలు చేశామని రావి అనురాధ రావడంతో సంబందిత అధికారులు మీ దగ్గర ఉన్న ఆధారాలు తీసుకరా వాలని తెలపడంతో ఇంతవరకు ఆదారాలు తీసురా లేదు ఆన్‌లైన్లో కూడ వారి వివరాలు లేవు కనుక రెవెన్యూ అధికారులు పరిశీలించి భూమి సమస్యలను పరిష్కరిం చాలని కోరుచున్నారు.

## 110 కిలోల గంధపు చెక్కలు స్వాధీనం - ఇద్దరు అరెస్ట్.

బళ్లారి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

బళ్లారి జిల్లా సండూరు తాలూకు ఉత్తర మరియు దక్షిణ అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అక్రమంగా తరలిస్తున్న 110 కిలోల గంధపు చెక్కలను స్వాధీనం చేసుకున్నారు.మహీంద్రా మొరాజ్జో వాహనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన రోళ్ల గ్రామంలో ఉన్న నిషత్ ప్రొగ్రెస్సివ్ ఫ్యాక్టరీకి తరలిస్తుండగా సుశీలనగర్ గ్రామానికి చెందిన లోకేష్ నాయక్, కిరణ్ కుమార్‌లను అధికారులు అరెస్ట్ చేశారు.తదుపరి అధికారులు రోల్ల గ్రామానికి వెళ్లి అక్కడి అటవీ, రెవెన్యూ, పోలీసు శాఖల సహకారంతో ఫ్యాక్టరీలో తనిఖీలు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 179 కిలోల గంధపు చెక్కలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన చెక్కలను పెనుకొండ అటవీ రేంజ్ అధికారికి అప్పగించారు.అరెస్ట్ చేసిన నిందితులను 15 రోజుల న్యాయపరమైన రిమాండ్‌కు పంపించారు. ఇప్పటివరకు మొత్తం 7 మంది నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ ఆపరేషన్ మూడు రోజుల పాటు కొనసాగిందని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

## గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయండి - ఎంపిడిఓ భాస్కర్


మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మార్చి 31వ తేదిలోపు మండల వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధిహామీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిడిఓ భాస్కర్ ఉపాధిహామీ సిబ్బం దికి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన ఉపాధిహామీ సిబ్బ ందితో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మార్చి 31వ తేదిలోపు ఉపాధిపనులన్నీ పూర్తి చేయాలని లేకుంటే నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని పనులు పెండింగ్ ఉండకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఏపిఓ భాగ్యలక్ష్మి, ఈసి దామోదర, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నేడు మేలు జాతి పెయ్యదూడల ప్రదర్శన


డాక్టర్ రత్నకుమార్ ఫైల్‌ఫోటో

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని నీలారెడ్డిపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేలు జాతి పెయ్య దూడల ప్రదర్శన జరుపుతున్నట్లు సహాయ సంచాలకులు డాక్టర్ రత్న కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఈ కార్యక్రమంలో మేలైన యాజమాన్య పద్దతులు పాటిస్తూ ఆరోగ్యకరమైన పెయ్యదూడలను న్యాయ నిర్ణేతలు గుర్తించి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు ఇవ్వనున్నారు.అలాగే ప్రదర్శన పాల్గొన్న రైతులందరికి ప్రోత్సాహక బహుమ తులు ఇవ్వబడును.ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా మేలైన యాజ మాన్య పద్దతులను పాటించడం వలన పెయ్యదూడలు త్వరగా ఎదకు వచ్చి మేలు జాతి పాడి పశువులుగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు.ఈ యాజమాన్యపద్దతుల పైన రైతులకు అవగాహన కల్పించి భవిష్యత్తులో అధిక పాల దిగుబడి సాదించేవిధంగా,ఎదకు వచ్చిన పశువుల్లో లింగ నిర్ధారిత వీర్యం ద్వారా వీర్య దానం చేయించి కేవలం పెయ్యిదూడలు పుట్టే విధంగా వచ్చిన సాంకేతికతను రైతులు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించబడును.ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా, ప్రేమ్ చంద్,ఉప సంచాలకులు డా, రమేష్‌రెడ్డి,డా, వెంకటేష్,సహాయ సంచాలకులు డాక్టర్ రత్నకుమార్,మండల పశు వైద్యఅధికారి డా,శ్రీకాంత్,గోల్డ్స్ మన్ సిబ్బంది పాల్గొననున్నారు.

## రికార్డులను తనిఖీచేసిన జిల్లా జాయింట్ కలెక్టర్


పంట పొలాలను పరిశీలిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామంలో రబీ పంట నమోదు రికార్డులను బుదవారం రైతులతో కలసి తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, వ్యవసాయశాఖ కమిషనరేట్ నుంచి తనిఖీకి వచ్చిన రికార్డులను పొలంలోకి వెళ్లి సూపర్ చెక్‌యాప్ ద్వారా తనిఖీచే శారు.అనం తరం రైతులతో మాట్లడుతూ వేరుశనగ,మొక్కజొన్న, వరి,దిగు బడులను గురించి ఆరా తీశారు.రబీ వరి ప్రస్తుతం నెల రోజుల పైరు దశలో ఉన్నదని మొక్కజొన్న ఎకరానికి 30 నుంచి 40 క్వింటాళ్ళ దిగుబడి వచ్చుచున్నదని రైతులు తెలియజేశారు. అదేవిధంగా వేరుశనగ గుజరాత్ గోల్డ్ కె6 రకములను సాగుచేస్తున్నామని కె6 రకంను రూ,7000 లతో క్వింటాల్‌ను కొనుగోలు చేయుచున్నారని తెలియజేశారు.రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశా రు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, మండల వ్యవసాయ అధికారి శ్యామ్ సుందర్‌రెడ్డి,ఆర్ఐ ప్రశాంత్‌బా బు,విఆర్ఓ నాగరాజు,ఎగ్రికల్చర్ అసిస్టెంట్ ఉష,గ్రామ రైతులు ఆరేటి రామక్రిష్ణ,శ్రీరాములు తదితిరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ కి ప్రత్యేక ధన్యవాదాలు

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ సిబ్బంది యొక్క ప్రధాన సమస్య గురించి బుదవారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లడిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ కి రాష్ట్ర స్పెషల్ పోలీసు సిబ్బంది వారి కుటుంబాలు ద్వారా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతూ కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటాం,ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ పోలీసు సిబ్బంది వాట్సాప్,ఫేస్‌బుక్,ఇన్స్టాగ్రామ్ లలో ఎమ్మెల్యే అసెంబ్లీ లో మాట్లాడిన వీడియో చూసి ఎమ్మెల్యేకు వారి మెసేజ్ లతో సంతోష వ్యక్తం చేశారు.వారి సమస్యలకు పరిష్కారం గతంలో ఇచ్చినట్లు ఒకసారి 100% కన్వర్షన్ ప్రభుత్వం నుండి తీసి ఆ ఖాళీలను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా తీసుకుంటే సరిపోతుందని వ్యక్తపరుస్తూ మాట్లడినదానికి సిబ్బంది కుటుంబాలు ఎమ్మెల్యేకి కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేయండి

### -కలెక్టర్‌కు ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ వినతి



అనంతపురం, ఫిబ్రవరి18 ప్రభాతవార్త

నగరపాలక సంస్థలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేయాల ని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు అజయ్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వినతి చేసిన వారిలో అసోసియేషన్ సలహాదారుడు డాక్టర్. ఎస్.కె. తిరుపాల్, ఉపా ధ్యక్షుడు కె.ఆర్.సురేష్,నాయకులు ఖజాంచి, ఎం. ఓబులేసు, జూటూరు వెంకటేశులు, వెంకట నరసయ్య, శశిభూషణ్, నరేష్ తదితరులు వున్నారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్‌తో మాట్లాడుతూ పారిశు ద్ధ్య కార్మికులకు 60ఏళ్ల వయస్సు పైబడినవారిని విధుల నుంచి తొలగిం చారని మానవ తధృకృథంతో వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకా శం కల్పిం చాలని విజ్ఞప్తి చేశారు. మూడు దశాబ్ధాలుగా మురికికాల్వలో, రోడ్లపై విధు లు నిర్వర్తించి వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ కుటు ంబాలను నెట్టుకొస్తున్నారని, వీరికి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఏమిలేవని, ఈ తరుణంలో వారి కుటుంబాలు దీనమైన స్థితిలో మనుగడ సాగిస్తు న్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున వారి కుటుంబాల్లో ఒకరికి జీవనోపాధి నిమిత్తం ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సమ్మెకాలం వేతనం చెల్లించాలి

### -సిఐటియు ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి

అనంతపురం ఫిబ్రవరి18 ప్రభాతవార్త

గత ఏడాది జూలై మాసంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెకాలం వేతనాలు చెల్లించాలని కోరుతూ సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు సాకే తిరుమలేసు, లక్ష్మీనరసమ్మ, బంగ్లా రాఘవ, శశింద్రకుమార్,పెన్నా, కమల్ తదితరులు మాట్లాడుతూ 60 ఏళ్లు పూర్తిచేసుకున్న వారిని విధుల్లో నుంచి తొలగించారని వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, అదనపు కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించండి


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

శింగనమల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని మారుస్తూ ఆ స్థానంలో జీ రాంజి పథకాన్ని తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు రామాంజినేయులు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నిదనవాడ సుంకులప్ప గుడి వద్ద అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 25వ తేదిన కూడేరు మండ లం లో తరిమెల నాగిరెడ్డి, జయంతి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు, ఈ కార్య క్రమానికి మండల పరిధి నుంచి పెద్ద ఎత్తున రైతు కూలీ సంఘం నాయ కులు, కార్యకర్తలు తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమ ంలో రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఎరిస్వామి, లక్ష్మీరంగయ్య, శంకర్, శ్రీనివా సులు, సూరి, నాగభూషణం, దైవత్యం, నాగమణి, సుదర్శన్, ఓబులేసు, నరసయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

04ATP18_04ATP18.qxd 18-02-2026 PM 10:29 Page 1



# మట్టి బకాసురులు...!

## వంక ప్రాంతాలను తవ్వేస్తున్న అక్రమార్కులు - అనుమతుల లేకుండా జోరుగా మట్టి వ్యాపారం ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

కంబదూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

కంబదూరు మండలంలో మట్టి, ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. మండల పరిధిలోని వంటారెడ్డిపల్లి , జెల్లిపల్లి వంక ప్రాంతాల్లో కొందరు అక్రమార్కులు అక్రమంగా త్రవ్వకాలు చేపడుతూ బకాసురుళ్ల మట్టిని మింగేస్తున్నారు. హీటాచి యంత్రాలతో త్రవ్వకాలు చేపట్టిన మట్టిని లారిలతో తరలించి అమ్ముకుంటూ పెద్ద మొత్తంలోనే సొమ్ము చేసుకుంటున్నారు. రెవెన్యూ, మైనింగ్ శాఖల అనుమతులు లేకుండా విచ్చలవిడిగా తవ్వకాలు చేపట్టడం వల్ల ప్రభుత్వ పరిధిలో ఉన్న గుట్టలు ,కొండలు ,వంకలు మంచులా కరిగి పోతున్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది.

ఎవరైనా ప్రశ్నిస్తే అన్ని అనుమతులు ఉన్నాయంటూ బుకాయిస్తూ పబ్బం గడుపుతున్నారు. అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టించుకోవలసిన మైనింగ్ అధికా రులు అటువైపు తొంగి చూడట్లేదు మండలంలోని పలు ప్రాంతాల్లో ఈ దందా సాగుతున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక ఇసుక అయితే మండలంలో అణువుగా ఉన్న వంక ప్రాంతాల నుంచి గుట్టు చప్పుడు కొందరు వ్యక్తులు ట్రాక్టర్లలో ఇసుకను కర్ణాటక ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు.అక్రమంగా కొండలను,గుట్టలను తవ్వుకొని అమ్ముకుంటున్నారు. తద్వారా రూ. లక్షలు జేబులు నింపుకుంటున్నారు. వంక ప్రాంతాల్లో తవ్వకా లు చేపట్టడం వల్ల చెక్ డ్యాములు దెబ్బతినే ప్రమాదం ఉందని స్థానిక రైతులు వాపోతున్నారు.కొండ గుట్ట, వంక ప్రాంతాల్లో తవ్వకాలు చేపట్టాలంటే మైని ంగ్, రెవెన్యూ అధికారుల అనుమతి తప్పనిసరి ఉండాలి. అలాం టివేమీ లేకుండా మట్టి బకాసురులు ఇష్టారా జ్యంగా ప్రభుత్వ భూము లో త్రవ్వకా లు చేపడుతూ మట్టిని తరలిస్తున్నారు. మట్టి తవ్వకాల వల్ల భూగర్భ జలాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమంగా తవ్విన మట్టిని రవాణా చేయడంతో ఆ ప్రాంతం కేజీఎఫ్ చిత్ర ంలో దృశ్యాలను తలపిస్తో ందనీ పలువురు అంటున్నారు. అధికారుల పర్య వేక్షణ లేమీ కారణంగా చుట్టు పక్కల కొండ గుట్టలు కనుమరుగవు తున్నాం యి.ఈ అక్రమాలకు పాల్పడేవారిపై సంబం ధిత అధికారులు చర్యలు తీసుకో వాలని పలువురు కోరుతున్నారు. అక్రమ తవ్వకాలను నిలిపివేయలని చెప్పాం...



అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్న దృశ్యం

**బాలకిషన్ , కంబదూరు తహాశీల్దార్** అక్రమ తవ్వకాలను నిలిపి వేయాలని చెప్పాం. మైనింగ్ అధికారుల అనుమ తితో మట్టి తవ్వుకోవాలి. ఇప్పటివరకు మండలంలో ఎక్కడ మేము అనుమతులు ఇవ్వలేదు. ఒకవేళ అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టినట్లయితే వారిపై మైనింగ్ అధికారుల సహకారంతో చర్యలు తీసుకుంటాం.

# కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో ఎంపీ బీకే పార్థసారథి కుటుంబం

పెనుకొండ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

విజయవాడలో ఇంద్రకీలాద్రి పై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారిని హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎంపీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు, అర్చనలు చేసి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బి.కే తో పాటు ఆయన సతీమణి కమలమ్మ, వారి వారసులు యువనేత సాయికళ్యాణ్, అల్లుడు శశి భూషణ్ పటేల్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నట్లు పెనుకొండ పట్టణంలోని హిందూపురం పార్లమెంట్ టిడిపి కార్యాలయం నుండి ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# శయనోత్సవంతో ముగిసిన లేపాక్షి బ్రహ్మోత్సవాలు

లేపాక్షి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ప్రసిద్ధి గాంచిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు బుధవారం శయనోత్స వంతో ముగిశాయి. దేవాలయంలో బుధవారం ఉదయం ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్, ఆలయ కార్యని ర్వాహాధికారి నరసింహమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్‌ల ఆధ్వర్యంలో దుర్గాదేవి, వీరభద్రస్వాములకు అభిషేకాలు, అర్చనలు నిర్వ హించారు. అనంతరం ఆగమికులు సునీల్‌శర్మ స్వామివారి వసంతోత్స వం, ధ్వజా అవరోహణ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి 8 గంటలకు వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా శివ పార్వతుల శయనో త్సవ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ మాట్లాడుతూ మహాశివ రాత్రి ఉత్స వాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



వసంతోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



స్వామివారి శయనోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు రైతులకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు రైతులకు లబ్ధి చేకూర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ రంగాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసా య శాఖ పరిధిలో రబీ 202526కు సంబంధించి ఈ పంటల నమోదు 86 శాతం పూర్తి కావడం జరగగా, మిగిలినది వెంటనే పూర్తి చేయాలన్నారు. యూరియా నిల్వలకి సంబంధించి బఫర్ స్టాక్ మైంటైన్ చేయడం జరుగుతోందని అధికా రులు తెలుపగా, ఇందులో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. ఏపీఎఫ్ఆర్ కి సంబంధించి 77 శాతం పూర్తి కావడం జరగగా, నెలాఖరునాటికి పెండింగ్ పూర్తి చేయాలని సూచించారు. కిసాన్ డ్రోన్స్ ఊబరైజేషన్ కు సంబంధించి 4,256 మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరగగా, వారికి డ్రోన్ సేవలు అందించేలా చూడాలన్నారు. కౌలు రైతుల గుర్తింపు కార్డులకు సంబంధించి జిల్లాకు 8, 500 లక్ష్యంకాగా, 5,157 కార్డులను మంజూరు చేయడం జరిగిందని, సిసిఆర్సి కార్డులను కలిగిన అర్హత ఉన్న రైతులకు రుణాలు ఇప్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఎల్డీఎంలను ఆదేశించారు. పంట మార్పిడి లు చేపట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పిఎండిడికేవై కింద సంబంధిత శాఖల అధికారులు ప్రణా ళిక రూపొందించుకోవాలని, సీడ్ ఫర్టిలైజర్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసిన వివచ్చే శనివారంలోపు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఎంపీఎఫ్సీ గోడౌన్లకు సంబంధించి 76 పూర్తి చేయడం జరగగా, మిగిలినవి వేగంగా పూర్తి చేయాలన్నారు. మార్క్ఫెడ్ పరిధిలో కందులను 10 వేల మెట్రిక్ టన్నులను కొనడం జరగగా, శనగల కొనుగోలుకు సంబంధించి రైతుల రిజిస్ట్రేషన్ చేస్తున్నామని, బుధవారం మొదలు కావడం జరిగిందని, నెలరోజుల పాటు రిజిస్ట్రేషన్ చేపట్టడం జరుగుతుందని అధికారులు తెలపగా, ఈ ప్రక్రియను కొనసాగించాలన్నారు. సిరికల్చర్ పరిధిలో జిల్లాలో మల్బరీ పెంపకం మరింత పెంచాలన్నారు. ప్రకృతి వ్యవసాయం కింద ఏటీఎం మోడల్ ను డిఆర్డీఏ ద్వారా టేకప్ చేయాలని, ఏపీఎంఐపీ, ఆత్మలు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, రైతులకు అదనపు రిసోర్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, డిఆర్డీఏ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, మార్కెటింగ్ ఏడి రాఘవేంద్ర కుమార్, డిసిఓ అరుణ కుమారి, ఆత్మా పీడీ పద్మలత, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్



సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు

# రాష్ట్ర శాసనసభ సందర్శన - విద్యార్థుల్లో ప్రజాస్వామ్య అవగాహన

## స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో కలిసి ఎమ్మెల్యే సురేంద్రబాబు రాజకీయ దిశానిర్దేశం

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా అవగాహన చేసుకునే అరుదైన అవకాశాన్ని అనంతపురం జిల్లా విద్యార్థులు పొందారు. అనంతపురం పట్టణానికి చెందిన ఏజీఎస్ పాఠశాల విద్యార్థులు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభను సందర్శించారు. గత ఏడాది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో నిర్వహించిన మాక్ అసెంబ్లీ ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్యంపై ఆసక్తి పెరిగిన నేపథ్యంలో, అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈసారి నిజమైన శాసనసభను ప్రత్యక్షంగా చూపించడం రాజకీయ అవగాహనకు కీలకంగా మారింది. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రత్యేకంగా చొరవ తీసుకొని, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందాన్ని శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడుతో పరిచయం చేశారు. అసెంబ్లీ కార్యకలాపాలు ఎలా సాగుతాయి, చర్చలు, తీర్మానాలు, ప్రజా సమస్యలపై ప్రభుత్వ బాధ్యత ఏమిటి అనే అంశాలను సులభంగా వివరించారు. ఈ సందర్శన రాజకీయంగా ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు విశ్లేషించారు.“ప్రజాస్వా మ్యంలో పాలకులు మాత్రమే కాదు, రేపటి పౌరులైన విద్యార్థులు కూడా వ్యవస్థను అర్థం చేసుకోవాలి. రాజకీయం అంటే కేవలం ఎన్నికలు కాదు ప్రజా ప్రయోజనాల కోసం జరిగే విధాన నిర్ణయాల సమాహారం” అని పేర్కొన్నారు. విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగి వారిలో ఉత్సాహాన్ని నింపారు. అమరావతిలోని అమరావతి శాసనసభ వద్ద స్పీకర్‌ను ప్రత్యక్షంగా కలిపి, అక్కడి ప్రక్రియలను వివరించినందుకు ఎమ్మెల్యే సురేంద్రబాబుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య బాధ్యతలపై దీర్ఘకాలిక అవగాహనను పెంపొందిస్తుందని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.



రాష్ట్ర శాసనసభను సందర్శించిన అనంతపురం ఏజీఎస్ పాఠశాల విద్యార్థులు

# జిల్లాలో విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి - జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

పుట్టపర్తి కలెక్టరేట్ లో జిల్లా లోని విద్యుత్ శాఖకు చెందిన విద్యుత్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్స్)లతో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తక్కువ వోల్టేజ్ సమస్యలు, వ్యవసాయ పెండింగ్ విద్యుత్ సర్వీసులు, కొత్త వ్యవసాయ కనెక్షన్ల కోసం ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పీజీఆర్ఎస్ ఫిర్యాదులు మరియు కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్ల నిర్మాణ పురోగతి వంటి అంశాలపై విస్తృతంగా సంబంధిత అధికారులతో చర్చించారు. జిల్లాలోని పలు మండలాల్లో కొనసాగుతున్న తక్కువ వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి అధికారులు ఫీల్డ్ స్థాయిలో పరిశీలనలు నిర్వహించి, అధిక లోడ్ ఉన్న ఫీడర్లు మరియు ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను సీనియారిటీ ప్రకారం పారదర్శకంగా విడుదల చేయాలని, కొత్తగా దరఖాస్తు చేసిన రైతులకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు సమయానికి అందుబాటులో ఉంచి, సేవలను త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కింద ఉన్న ఫిర్యాదులను నిర్ణీత గడువులో పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. అలాగే శ్రీ సత్యసాయి సర్కిల్ పరిధిలో ప్రతిపాదిత మరియు నిర్మాణంలో ఉన్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ల పనులను వేగవంతం చేసి, భూసేకరణ మరియు టెండర్ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో వ్యవసాయ మరియు గృహ వినియోగదా రులకు నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి, సమయపాలనతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చర్చించిన అంశాలపై క్రమం తప్పకుండా పురోగతి నివేదికలు సమర్పించాలని సూచించారు.

# తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా అప్రమత్తంగా వుండాలి

## -ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ జస్వంతరావు సూచన

అనంతపురం ఫిబ్రవరి18 ప్రభాతవార్త

.ప్రస్తుతం వేసవికాలంలో ఆసన్నమౌతోందని నగరవాసులకు మంచినీటి సరఫరాల్లో ఎలాంటి అంతరాయం కలుగకుండా నిరంతరం అప్రమత్తంగా వుండాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస ్వంత రావు సూచించారు. బుధవారం ఆయన సూపరింటెండెంట్ ఇంజనీరు రాజశేఖర్‌తో కలిసి పిఏబిఆర్ డ్యాం వద్ద ఇంటెక్ వెల్‌ను, ముద్దలాపురం వద్ద వున్న ఫిల్టరేషన్ ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇంటెంక్ వెల్ వద్ద నీటి పంపింగ్ మోటార్ల పనితీరు, నీటి శుద్ధి కేంద్రంలో ఫిల్టర్‌బెడ్స్, శుద్ధికి వినియోగిస్తున్న ఆలం,క్లోరినేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ తాగునీటి శుద్ధిచేయడంలో బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. అలాగే నగర ప్రజలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడంలో ఎలాంటి అవాంతరాలు ఏర్పడిన తక్ష ణం మరమ్మ తులు చేయా లని, నిరంతరం ప్రత్యేక దృష్టి సారించి వేసవిలో నీటి సమ స్య ఉత్పన్నం కాకుండా చూడా లనిసంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటి ఇంజనీర్ సత్య నారాయణ, అసిస్టెంట్ ఇంజనీరు సాయి నాథ్‌లకు సూచించారు.



నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమిష నర్ జస్వంతరావు, ఇంజనీరింగ్ అధికారులు

# రైల్వే ప్రయాణికుల సౌలభ్యం, భద్రతా పై దృష్టి పెట్టండి - డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

గుంతకల్. రైల్వే ఫిబ్రవరి : 18 ప్రభాత వార్త

గుంతకల్ రైల్వే డివిజన్ లో మదనపల్లె రోడ్,పీలేరు, కదిరి రైల్వే స్టేషన్‌ను విస్తృతంగా తనిఖీ చేశారు .రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్ర ఎస్ గుప్తా సంబంధిత శాఖాధికారులతో కలిసి జరుగుతున్న పునర్వికాస పనులను సమీక్షించారు. ప్రయాణికుల సౌకర్యాల పురోగతిని పరిశీలించారు. వివిధ కార్యక్రమాల పురోగతిని అంచనా వేశారు. నిర్ణయించిన గడువును కచ్చితంగా పాటిస్తూ, నాణ్యత ప్రమాణాలలో ఎలాంటి రాజీ లేకుండా పనులను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే, ప్రయాణికుల సౌలభ్యం, భద్రతా చర్యలు మరియు స్టేషన్ సమగ్ర మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం గురించి చర్చించి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి చర్యలు చేపట్టాలన్నారు. వీరి వెంట డివిజన్ అధి కారులు డి.ఎన్ మణికంఠ, సీనియర్ డీ.సీ.ఎం మనోజ్, సీనియర్ డి. ఈ ఎలక్ట్రికల్ శ్రీనిభాద్ మరి యు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను సమీక్షించిన డిఆర్ఎం గుప్తా

# ఏపిఎస్‌పి బెటాలియన్ సిబ్బందికి జీఓ 329 అమలు చేయండి

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

.ఏపిఎస్‌పి బెటాలియన్ సిబ్బంది జీఓ 329 అమలు చేసి ఆదుకోవాలని అసెంబ్లీలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. జీఓ 329 అమలు లేకపోవడంతో ఏపిఎస్‌పి సిబ్బందికి 10 ఏళ్ల సర్వీసు తర్వాత ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగానికి 40 శాతం కోటా ఉన్నప్పటికీ గత వైసిపి ప్రభుత్వంలో పూర్తిగా ఈ అవకాశాలు పట్టించు కోకపోవడం వల్ల 12 నుంచి 18 సంవత్సరాలు సర్వీసు ఉన్నప్పటికీ మారేందుకు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి సభ దృష్టికి తీసుకొచ్చారు. 6, 12, 18 సంవత్సరాలకు ఇచ్చే ఇంక్రిమెంట్లు కోల్పోవడమే కాకుండా మారిన తర్వాత ఏఆర్ కానిస్టేబుల్ 7 సంవత్సరాలు జూనియర్‌గా చూపించడం వల్ల తగిన ప్రమోషన్లు పొంద లేక వారిని కానిస్టేబుల్‌గానే చూపుతున్నా మని వారితోపాటు సివిల్ కానిస్టేబుల్‌గా చేరిన వారు సిఐ వరకు పదో న్నతులు పొందే అవకాశాలు ఉన్నాయి. ఈ జీఓలో ఉన్న అవకాశాలు ఏపిఎస్ పి సిబ్బందికి కల్పించాలని సంబంధిత మంత్రిని సభాసా క్షిగా ఎమ్మెల్యే కోరారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# ప్రతి విద్యార్థికి రాజకీయాలపై అవగాహన ఉండాలి

## - ఎజీఎస్ విద్యార్థులు అసెంబ్లీ సందర్శన సందర్భంగా పరిటాల సునీత

## - విద్యార్థులను ఆప్యాయంగా పలుకరించిన ఎమ్మెల్యే సునీత

అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో

విద్యార్థి దశ నుంచే రాజకీయాలు, కరెంట్ అఫైర్స్ మీద అవగాహన ఉండాలని విద్యార్థులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని ఏజీఎస్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి అసెంబ్లీలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్ని వీక్షించారు. స్పీకర్ అనుమతితో వారు శాసనసభ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు జిల్లా ఎమ్మెల్యేలను ప్రత్యేకం గా కలిశారు. అసెంబ్లీ సమావేశాలు ఎలా ఉన్నాయి, అక్కడ ఏమేమి తెలుసు కున్నారని విద్యార్థులనడిగి ఆరా తీశారు. ప్రతి ఒక్కరికి చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని తెలుసుకోవాల్సి న బాధ్యత ఉందన్నారు. ముఖ్యంగా విలువలతో కూడిన రాజకీయాలు ఎలా ఉంటాయన్నది తెలుసుకోవాలన్నారు. రాజకీయాల్లో మంచి, చెడు రెండూ ఉంటాయని.. వాటిని గమనించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.



ఎమ్మెల్యే పరిటాల సునీతతో విద్యార్థులు

# దువులోగా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి - కలెక్టర్ ఓ. ఆనంద్

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఇంజనీరింగ్ శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి ఆయా పనులను మార్చి 31 లోగా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆర్.అండ్.బి, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్, సమగ్ర శిక్ష, మైనర్ ఇరిగేషన్, ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఇంజనీరింగ్ సెక్టార్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపడుతున్న రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం, విలేజ్ హెల్త్ క్లినిక్ ల భవనాల నిర్మాణం లక్ష్యం మేరకు మార్చినాటికి పూర్తి చేయాలని, విలేజ్ హెల్త్ క్లినిక్ లలో నెలకొన్న స్థలం సమస్యలనుపరిష్కరించాలని ఆదేశించారు. ఎన్హెచ్ఎం స్కీం పనులు చేయకపోతే మార్చినాటికి నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని, ఎన్హెచ్ఎం పనులు జరిగేలా చూడాలన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద మంజూరు చేసిన పనులను చేపట్టాలని, పనులు పెండింగ్ ఉండడానికి వీలు లేదన్నారు. ఇప్పటికే మంజురై గ్రౌండ్ చేసిన పనులను నెలలోపు పూర్తి చేయాలన్నారు. ఆర్.అండ్.బి పరిధిలో మొదలుకాని రోడ్ల పనులను మొదలుపెట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా బిల్లుల చెల్లింపులు, పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను లక్ష్యం మేరకు చేపట్టాలని, ఇందులో 342 పూర్తయ్యే స్థాయిలో ఉండ గా, మొదలుకాని 42 పనులు మొదలుపెట్టాలని, పెం డింగ్లో ఉన్న 50 శాతం పనులు పూర్తిగా అన్ని పనులు గ్రౌండ్ చేయాలని, మార్చి నాటికి లక్ష్యం చేరుకోవాలన్నారు. ఇంజనీ రింగ్ అసిస్టెంట్లు వారి సచివాలయం పరిధిలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను మానిటర్ చేయాలన్నారు. ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అన్ని రకాల ఇంజనీరింగ్ పనులు వేగవంతంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయలని ఆదేశించారు. అలాగే పీఎం శ్రీ, పి.ఎం అజయ్, 15 మరియు 18 ఆర్థిక సంఘం, ఎంపీ లాడ్స్, సాస్కి, జలజీవన్ మిషన్ తదితర పథకాలకు సంబ ంధించిన పనులు పూర్తి చేయాలని అలాగే వివిధ దశల్లో ఉన్న పెండింగ్ పనులను కూడా మార్చి మాసం ఆఖరిలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, సిపిఓ అశోక్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, పీఆర్ ఎస్ఈసుబ్బారాయుడు, ఎస్పీడీ సీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, ఆర్.అండ్.బి, ఈఈ ఏపీ ఎం ఎస్ ఐ సి రామ్మోహన్, ఈ ఈ ప్రభాకర్ రెడ్డి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

# సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయండి

## - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సంస్థాగతంగా వైఎస్ఆర్‌సిపిని బలోపేతం చేయాలని వైసిపి జిల్లా అధ్ యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. అనంతపురం రూరల్ పంచాయితీ సచివాలయం-2 సంస్థాగత కమిటీలను బుధవారం వైసిపి సీనియర్ నాయకులు నగేష్ ఆధ్వర్యంలో స్థానిక నేతలు జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. సమిష్టిగా పని చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేద్దామని సూచించారు. ఈ సందర్భంగా కమిటీ ఎంపికలో సమర్థవంతంగా పని చేసే నాయకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి బిసి రమేష్‌గౌడ్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ సంపంగి రామాంజినేయులు, నాయకు లు శ్రీనివాసులు, నాగార్జున, వేణు, రవి, నాగరాజు, సురే ష్, ఓబుళేసు, తౌషిఫ్, రాము తదితరులు పాల్గొన్నారు.



జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి కమిటీ జాబితాను అందిస్తున్న నేతలు

# జిల్లా కేంద్రంలోని కొవ్వూరు నగర్ హత్య కేసు 24 గంటల్లోనే ఛేదింపు

## - హత్య కేసులో నిందితులు అరెస్టు - త్రీ టౌన్ సీఐ రాజేంద్రనాథ్

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త అనంతపురం కొవ్వూరు నగర్ ప్రాంతంలో ఫిబ్రవరి 16వ తారీఖు రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో జరిగిన గౌసియా బేగమ్ హత్య కేసును పోలీసులు 24 గంటల వ్యవధిలోనే ఛేదించారు. హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసి కోర్టు హాజరు పెంచినట్టు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ రాజేంద్రనాథ్ చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మల్కా జాఫర్ పరారీలో పరారీలో ఉన్నాడన్నారు. తొందర్లోనే అతనిని కూడా అరెస్ట్ చేస్తామన్నారు. మొదటి నిందితుడు మల్కి జాఫర్ తన భార్యతో హత్యకు గురైన గౌసియా బేగమ్ కుమారుడు ఇమ్రాన్ ఖాన్ సన్నిహితంగా ఉన్నాడనే అనుమానంతో కుట్ర పన్నినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 16వ తేదీ రాత్రి 9.30 గంటల సమయంలో తన బంధువులను బాధితురాలి ఇంటికి పంపించాడు. నిందితులు ఇమ్రాన్ ఖాన్‌ను కట్టెలతో కొట్టి హత్య చేయాలనే ఉద్దేశ్యంతో దాడి చేశారు. అదే సమయంలో అడ్డుగా వచ్చిన గౌసియా బేగమ్‌ను కూడా కట్టెలతో కొట్టి, కాలితో తన్నడంతో ఆమె స్పృహ కోల్పోయింది. వెంటనే ఆమెను అనంతపురము ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి మరణించినట్లు నిర్ధారించారు. ఈ ఘటనలో గౌసియా బేగమ్ కోడలు మరియు కుమారుడు ఇమ్రాన్ ఖాన్ గాయపడ్డారు. గాయపడిన ఇమ్రాన్ ఖాన్ ఫిబ్రవరి 17 తారీఖున ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ చెప్పారు. హత్యలో పాల్గొన్న ప్రక్రునిషా బేగం (62) భద్రంపల్లి మహమ్మద్ రఫీ ( 53) షేక్ ఇంతియాజ్ (32) షేక్ మొహమ్మద్ గౌస్ ( 32) షేక్ షేక్షావలి (55) భద్రంపల్లి రెహానా)35) బుధవారం బళ్లారి బైపాస్ రోడ్డులోని ఎల్ఐసి కార్యాలయం వద్ద నిందితులు ఉన్నారని సమాచారం రాగా వెంటనే తన సిబ్బందితో వెళ్లి అరెస్ట్ చేశామని రాజేంద్రనాథ్ చెప్పారు.



నిందితులను అదుపులో తీసుకున్న పోలీసులు

# రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు 12 మంది క్రీడా కారులు ఎంపిక - పిఎస్‌డిఓ మంజుళ

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు 12 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిణి మంజుళ పేర్కొన్నారు. నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరుగు తున్న జిల్లా స్థాయి చెస్ పోటీలలో వివిధ విభాగాల నుంచి 124 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. వీరిలో రాష్ట్ర జట్టుకు 12 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు ఆమె పేర్కొన్నారు. తిరుపతిలో ఈ నెల 21, 22న జరగనున్న పోటీల లో వీరు పాల్గొన నున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని ఆమె అభినందించారు.



రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన క్రీడా కారులు